


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 25-09-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 13 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ఎమ్మెల్యే సర్వేశ్వరరావుకు పాడేరులో, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమలకు అరకులో

## ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

- అమర్ రహే కిడారి సర్వేశ్వరరావు అంటూ భారీ ర్యాలీ
- కన్నీరుమున్నీరుగా విలపించిన కార్యకర్తలు, ప్రజలు
- అమానుష చర్య అంటూ పలువురు ఖండన
- అంత్యక్రియలకు హాజరై నివాళులర్పించిన పలువురు మంత్రులు, ప్రముఖులు,
- పెద్ద ఎత్తున హాజరైన గిరిజన ప్రజానీకం





అరకు / విశాఖపట్నం : మావోయిస్టులు ఘాతుకానికి బలైన ప్రభుత్వ విప్, అరుకు శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు సివేరి సోమకు సోమవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. కిడారి సర్వేశ్వరరావుకు పాడేరులో అంత్యక్రియలు జరుగగా, సివేరి సోమ కు అరుకు లో అంత్యక్రియలు జరిగాయి. ఉప ముఖ్యమంత్రి మరియు హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, ఎక్సైజ్ శాఖ మంత్రి కె ఎస్ జవహర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తదితర మంత్రులు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విశాఖ విమానాశ్రయం నుండి హెలికాప్టర్లో బయలుదేరి అరుకు చేరుకున్నారు. అక్కడ మాజీ శాసనసభ్యులు సివేరి సోమ భౌతిక కాయానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసానిచ్చారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో బయలుదేరి పాడేరు చేరుకున్నారు. పాడేరులో కిడారి సర్వేశ్వరరావు భౌతిక కాయానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇటువంటి అమానుష చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని తీవ్రంగా ఖండించారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని భాస్కర్, శాసనమండలి సభ్యులు పప్పల చలపతిరావు, పి వి ఎన్ మాధవ్, గుమ్మడి సంధ్యారాణి, గాదే శ్రీనివాసులునాయుడు, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, జి.వి.ఆర్ నాయుడు, వాసుపల్లి గణేష్ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గిడ్డి ఈశ్వరి, వంగల పూడి అనిత తదితరులు సర్వేశ్వరరావు కి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్,

తరువాయి 2లో..

### తెదేపా గెలుపు

## చారిత్రక అవసరం

-ఈ ఏడాది ప్రవాసాంధ్రులకు ఓటుహక్కు వస్తోంది

-సొంత గ్రామానికి ఏంచేయాలో ప్రవాస ఆంధ్రులు ఆలోచించాలి

-ప్రపంచ దేశాలలో పసుపు జెండా రెపరెపలాడుతుంది

ప్రవాసాంధ్రులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



న్యూయార్క్: హత్యలకు, విధ్వంసానికి ప్రజాస్వామ్యంలో తావులేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రాణం పోసే ప్రతిభ లేనప్పుడు, ప్రాణం తీసే హక్కు కూడా ఎవరికి లేదని స్పష్టం చేశారు. నిర్మాణమే అందరి బాధ్యత కావాలి తప్ప.. విధ్వంసం నైజం కారాదని హితబోధ చేసారు. అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోము హత్యలను అందరు ఖండించాలని సీఎం పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో భాగంగా ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ ఏడాది ప్రవాసాంధ్రులకు ఓటుహక్కు వస్తోందని... అమెరికా నుంచే వారంతా ఓటేయవచ్చని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా మళ్లీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని చంద్రబాబు అన్నారు.

గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఐటి మీద పెట్టిన శ్రద్ధ వల్లే ఈరోజు ఇంతమంది అమెరికా రాగలిగారని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. వందలాది ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పడం వల్లే రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రతిభ పెరిగిందని అన్నారు. దూరం అనేది పెద్ద సమస్య కాదని.., సొంత గ్రామానికి ఏం చేయాలో ప్రవాస ఆంధ్రులు ఆలోచించాలని కోరారు. అమెరికాలోని అన్ని నగరాల్లో తెలుగువారు ఉన్నారని... వారంతా అటు వృత్తిలో రాణిస్తూనే.. ఇటు సేవా కార్యక్రమాల్లో ముందుడటాన్ని ప్రశంసించారు . సమాజ సేవలో ముందున్న ప్రవాసాంధ్రులందరికీ అభినందనలు తెలిపారు. ఇటీవలే అమెరికాలో లోకేశ్ ఆధ్వర్యంలో తెదేపా మహానాడు బ్రహ్మాండంగా నిర్వహించారని.. అదే స్ఫూర్తిని ఇకపై కూడా కొనసాగించాలని

తరువాయి 2లో..

## గవర్నర్‌పై మండిపడ్డ రఘువీరా



విజయవాడ: గవర్నర్ నరసింహన్‌పై ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మండిపడ్డారు. రాఫెల్ కుంభకోణంపై ఫిర్యాదు చేయడానికి గవర్నర్ అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరసింహన్ బీజేపీ గవర్నర్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాఫెల్ యుద్ధ విమానాల కుంభకోణంపై పోరాటం ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏపీ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశమైంది. టీడీపీ-బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి

తరువాయి 2లో..

## ఎపిలో పోలీస్ వ్యవస్థ దారుణంగా దిగజారిపోయింది



- అధికారపార్టీ నేతల అక్రమాలకే వాళ్లు కాపలా - జరగని కుంభకోణాన్ని చిత్రీకరిస్తున్నారు
- చంద్రబాబు వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదం
- ప్రతిపక్షాలన్నీ కలసి ప్రధానిపై బురద జల్లే ప్రయత్నం - ఎపి బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

విజయవాడ: అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే సోమను మావోయిస్టులు చంపడం పిరికిచర్యగా ఎపి బిజెపి అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అభివర్ణించారు. మావోయిస్టుల చర్యను బీజేపీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సోమవారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎపిలో పోలీస్ వ్యవస్థ దారుణంగా దిగజారిపోయిందని అన్నారు.

రాష్ట్రంలో పోలీసులకు అధికార పార్టీ నాయకుల అక్రమాలకు కాపలా కాయడమే వృత్తిగా మారిందన్నారు. ప్రతిపక్షాలు రాఫెల్ కుంభకోణం అంటూ ఒక జరగని కుంభకోణాన్ని జరిగినట్లు చిత్రీకరణ

తరువాయి 2లో..

### అలుపెరుగని బాటసారి @ 3000 కి.మీ

## పైలాన్ ఆవిష్కరణ

- చరిత్రాత్మక ఘట్టం
- నడిచేది నేను.. నడిపించేది ప్రజల అభిమానం
- జనసంద్రంగా మారిన కొత్తవలస
- ఎస్ కోటలో ఎక్కడ చూసినా అవినీతే
- వైఎస్సార్ హయాంలో పోలవరం పనులు పరుగెత్తాయి
- పోలవరం విషయంలో చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారు

కొత్తవలస బహిరంగ సభలో వైఎస్ జగన్



కొత్తవలస(విజయనగరం) : కష్టాల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడుతున్న రాష్ట్ర ప్రజలకు నేనున్నాంటూ భరోసా ఇవ్వడానికి ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రజాసంకల్పయాత్ర ప్రభంజనం సృష్టిస్తోంది. గతేడాది నవంబర్ 6న ఇడుపులపాయలో ప్రారంభమైన పాదయాత్ర నేడు 3000 కిలోమీటర్ల మైలురాయిని అధిగమించింది. చంద్రబాబు అవినీతిని ఎలుగెత్తిం చాటుతూ.. పేదల ఉసురు పోసుకుంటున్న విధానాలను తూర్పారాబడుతూ సాగిస్తున్న యాత్రకు 11 జిల్లాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జననేత

తరువాయి 7లో..



# కిడారి హత్య అత్యంత దారుణం





అనకాపల్లి : అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోములను హత్య చేయడం అత్యంత దారుణం అని అనకాపల్లి పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు డాక్టర్ కాండ్రేగుల నారాయణరావు అన్నారు. ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ కార్యాలయంలో సోమవారం వారి మృతికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు ఘాతకానికి అమరులైన కిడారి, సివేరి సోమాలు ఆత్మలకు శాంతి చేకూరాలని అన్నారు. ముందుగా చిత్రపటాలకు పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని, తెలుగుదేశంపార్టీలో చేరినప్పటి నుండి, మంచి నాయకునిగా గుర్తింపు పొంది ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. ప్రభుత్వ విప్ పదవి కూడా, కట్టబెట్టడం జరిగిందన్నారు. అయినప్పటికీ మావోయిస్టులు వారి ఉనికిని చాటుకునేందుకు అన్యాయంగా అత్యంత పాసరికంగా చంపడం ప్రజా స్వామ్య దేశంలో తగదన్నారు. హింసకు తావులేదని, ఆవేదన వ్యక్తం చేసారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుబూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొణతాల వెంకటరావు, మళ్లసురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ కొణతాల నూకునాయుడు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని జార్జిక్లబ్‌లో జరుగుతున్న తెలుగుదేశంపార్టీ శిక్షణా తరగతులకు తెలుగుదేశం పార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర పాల్గొని, మావోయిస్టుల దాడిలో మృతి చెందిన, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమాకు ఘననివాళులు అర్పించారు. ఈసందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ మన్యంలో నిన్న జరిగన సంఘటన మేము తీవ్రంగా ఖండిస్తున్నామని కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమా మృతిచెందడం తెలుగుదేశంపార్టీకి తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాడ సానుబూతిని తెలియజేస్తూ 2 నిమిషాలు మౌనంపాటించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రాజు మాడుగుల మండల తెలుగు దేశం పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్న చిత్రం.

# హృద్రోగుల చికిత్సకు నూతన పరికరం: డాక్టర్ తిరుమల ప్రసాద్



విజయనగరం: హృద్రోగ చికిత్సకు నూతన, అధునాతన పరికరాన్ని ప్రతేశపెడుతున్నామని డ్టార్ తిరుమల ప్రపసాద& తెలిపారు. సోమవారం ఇక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా అత్యాధునిక 'కేచ్ లాబ్' పరికరం అందుబాటులోకి తెచ్చామని దీనిని ఈనెల 29వ తేదీ విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. 2012లో ప్రారంభమైన ఆసేపత్రి ఎందరికో సేవలు అందించిం దని అన్నారు. 50వేల 851 ఓ.పి.కేసులు, 6 వేల ఎన్జియోగ్రమ్‌లు 155 కేసులు తనిఖీ జరిగిందని అందులో పిటాసిఏ (స్టంట్) 50 కేసుల్లో అమర్చడం జరిగిందన్నారు. కాగా ఈ నూతన పరికరం ద్వారా శరీరంలో ఎక్కడ రక్తం గడ్డకట్టినా, లేదా ప్రసరణ నిలిచిపోయినా గుర్తించి అవసరమైన చికిత్స అందించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. అలాగే మై హీర్ట్, యువర్ హార్ట్ పేరుతో ఈ నలె 29వ తేదీన ర్యాలీ నిర్వహిస్తున్నామని స్థానిక కోట జంక్షన్ నుంచి ఆసుపత్రి పరిసరం వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు ఉదయం ఉచిత గుండె తనిఖీ శిబిరం నిర్వహిస్తామన్నారు. రేండమ్ బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్, ఇసిజి, అవసరమైన వారికి టూడి, ఇసిహెచ్‌ఓ స్క్రీనింగ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమాలను జయ ప్రదం చేయవల సిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రకాష్‌చంద్‌రాణా, ఎనోస్థిసియా డాక్టర్ పి.ఎస్.వి.రామారావు, మెడికల్ సూపరింటెడెంట్ డాక్టర్ సిహెచ్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి గోత్రనామాలతో

# పైడితల్లి అమ్మవారికి వైకాపా నేతలు ప్రత్యేక పూజలు



విజయనగరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాపుట్టిన విజయనగరం జిల్లాలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా సంకల్పయాత్ర మూడువేల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి నాయకులు అవనాపు విక్రమ్ జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్‌లు సంతోషం వ్యక్తం చేశారు. పాదయాత్ర సోమవారం జిల్లాలో ప్రవేశించి మూడువేలకిలో మీటర్ల యాత్ర పూర్తయి జగన్‌మోహన్‌రెడ్డి పైలాన్ ఆవిష్కరించిన సందర్భంగా అవనాపు విక్రమ్ నాయకత్వంలో పట్టణంలోని పైడితల్లమ్మవారి ఆలయంలో జగన్‌మోహన్‌రెడ్డి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ఎదుట 301 కొబ్బరి కాయులు కొట్టి పాదయాత్ర విజయవంతం కావాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 116 నియోజకవర్గాలు , 1650 గ్రామాలు, 44 మున్సిపాల్టీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్‌లు, 11 జిల్లాలో పాదయాత్ర కొనసాగి జగన్‌మోహన్ రెడ్డి 12వ జిల్లాగా మన విజయనగరం జిల్లాలో ప్రవేశించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ నాయకత్వంలో జిల్లాలో పాదయాత్ర విజయవంతం చేద్దామన్నారు. గతంలో కూడా జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్ర మనజిల్లా నుండే ప్రారంబించిన విషయాన్ని విక్రమ్ గుర్తు చేశారు. శనివారం జగన్‌మోహన్‌రెడ్డిని కలసి జిల్లాలో పాదయాత్ర విజయవంతంనకు స్వాగత సన్నాహాలు చేస్తున్నామని చెప్పడం జరిగిందని అందుకు జగన్‌మోహన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారని విక్రమ్ తెలిపారు. పార్టీ జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో పాదయాత్ర విజయవంతానికి ఎన్నో ఆత్మీయ సమా వేశాలు నిర్వహించామన్నారు. దివంగత ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి తరహా సంక్షేమ పాలన రావాలంటే వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న పాదయాత్రను ప్రజలు ఆశీర్వదించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాడు అప్పారావు, గంటా చినతల్లి, మాజీ కౌన్సిలర్లు పిన్నింటి చంద్రమౌళి, పొట్నూరు వెంకటి, పొట్నూరు పద్మ, కోరాడ సూర్య ప్రభావతి, యర్రంశెట్టి సునీత, పార్టీ నాయకులు కనకల రఘు రామారావు, కలపర్తి లక్ష్మి, ముళ్ళ త్రినాధ్, పిలకా శ్రీను, గంటా సూర్యారావు, దొంతల రమణ, సుంకరి నారాయణరావు, ప్రసాద్ ప్రభు, చంటి, కర్రోతు వెంకటరావు, నవాబ్ ఖాన్, బంటుపల్లి నారాయణ ప్పడు, దత్తి సోమునాయుడు, బలగం సత్తిబాబు, రెడ్డి రామ్ము, కోట్ల పైడిరాజు, దొంతల సత్తిబాబు, వంకర గురుమూర్తి, గొర్లి సురేష్, తురాల శ్రీను, పడగల శ్రీను,షేక్ మారీష్, వాసురాజు, మోహన్, పార్టీనాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# డెంగీ నిర్ధారణ చేస్తున్న ల్యాబ్‌లపై దాడులు చేయాలి

- సెల్ కౌంటర్ లేకుండానే నిర్ధారణ..అధికారులు కళ్లు తెరవాలి
- అఖిలపక్ష నాయకులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



నర్సీపట్నం : సెల్ కౌంటర్ లేకపోయినా డెంగి నిర్ధారణ చేస్తూ ప్రజల డబ్బుహరిస్తున్న ల్యాబ్‌లు, క్లినిక్‌లపై అధికారులు దాడులు చేయాలని అఖిలపక్షం, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ లక్షా 70వేల లోపు ప్లేట్‌లెట్ కౌంట్ ఉంటే డెంగీ పాజిటివ్ అని నిర్ధారించేసి ఒక్కో పేషెంట్ నుండి రూ.20వేల నుండి 30వేల వరకు గుంజుతున్నారన్నారు. ఇటీవల ప్రారంభించిన ఒక డాక్టరు 45 రోజుల్లో 300 మందికి డెంగి పరీక్షలు పాజిటివ్‌గా చూపించి 6కోట్ల రూపాయలు వ్యాపారం జరిపారన్నారు. సదరు ల్యాబ్‌లో జయమిత్ర అనే డెంగీ నివారణ కార్డుల వాడకం సుమారు 1000 కొనుగోలు చేసినట్లు తెలుస్తోందన్నారు. డెంగీ రిపోర్టుతో పరీక్ష నిర్ధారణ కార్డు ఇవ్వకుండా ల్యాబ్ యాజమాని, అడగకుండా వైద్యులూ ఏకమై రాత్రి వేళ సిట్టింగులు జరిగిన సంఘటనలు ఇటీవల చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ప్లేట్‌లెట్ ఎక్కించాలంటూ మూడు బ్యాగులకు కనిష్టంగా 6వేల నుండి 10వేల వరకూ మిగతా 10వేల చార్జీల రూపంలో ప్రజలని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక ల్యాబ్‌లో 90వేల ప్లేట్‌లెట్స్ వస్తే అదే పరీక్ష అరగంటలో మరో ల్యాబ్‌లో 2లక్షల వచ్చిందన్నారు. ఎటువంటి ట్రీట్‌మెంట్ లేకుండానే ఇలా మోసం చేసి ప్రజల్ని దోచుకుంటుంటే అధికారులు మామూళ్ల మత్తులో పడి కళ్లు తెరవడం లేదన్నారు. ఐదు సంవత్సరాలుగా నర్సీపట్నం ఒక్క ల్యాబ్‌పైనా తనిఖీలు, దాడులు లేకపోవడమే దీనికి నిదర్శనమన్నారు. ఎండి జనరల్ మెడిసిన్ చేసిన వారు కాకుండా ఆర్ఎంపి కూడా వైద్యం చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నిం చారు. యంత్రాలు లేకుండా మంత్రాలు వేస్తున్నా వీరిపై చర్యలకు ఉపక్రమించాలని కోరారు. ల్యాబ్ పరీక్షల్నే దేవుడిగా భావిస్తున్న ప్రజల మానసిక బలహీనతను రెండు సంవత్సరాలుగా వ్యాపారం లేదని భావించిన డాక్టర్లు, ల్యాబ్ యాజమానులు ఏకమై ప్రజల ప్రాణాలపై ఏరుకుని తినేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రైవేటు ల్యాబ్‌లలో సాధ్యమైన డెంగీ పరీక్షలు ఏరియా ఆసుపత్రిలో ఎందుకు సాధ్యపడదో అధికారులు చిత్తశుద్ధి ఉంటే వివరణ ఇచ్చి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, బిఎస్‌పి ఇన్‌చార్జ్ నేతలనాగేశ్వరరావు, డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, బెల్లాల రాజు పాల్గొన్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.20/2018-19/SE(W)/ E.E-V/DB, Dt:20-09-2018

| | | Tender Notice (14 DAYS) |
|---|---|---|
| 1. | Number of works | : 25 Works |
| 2. | Value of Works (ECV) | : Rs.425.27 Lakhs |
| 3. | Down Loading Starting Date | : 22-09-2018 @ 10.00 PM |
| 4. | Down Loading End Date | : 08-10-2018 @ 03.00 PM |
| 5. | Last date of submission Bid | : 08-10-2018 @ 03.30 PM |
| 6. | Date of opening Tenders | : 08-10-2018 @ 04.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact EE-V before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in

S.E(works)


మొదటి పేజీ తరువాయి

## తెదేపా గెలుపు చారిత్రక అవసరం

కోరారు. ఏ పార్టీ వల్ల పైకి వచ్చామో ఆ పార్టీకి ప్రచారం చేయడం అందరి బాధ్యతని సీఎం తెలిపారు. ప్రపంచ దేశాలలో పసుపు జెండా రెపరెపలాడుతుందని ఎవరూ ఊహించలేదన్న చంద్రబాబు.. ఇది ఒక రాజకీయ పార్టీకి దక్కిన అపూర్వ గౌరవంగా పేర్కొన్నారు.

## గవర్నర్‌పై మండిపడ్డ రఘువీరా

తీసుకెళతామని రఘువీరారెడ్డి చెప్పారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ఏపీ వ్యవహారాల ఇన్‌చార్జీ ఊమెన్ చాందీ, రఘువీరారెడ్డి, కేవీపీ రామచంద్రరావు, పల్లంరాజు హాజరైనారు.

## ఎపిలో పోలీస్ వ్యవస్థ దారుణంగా దిగజారిపోయింది

చేస్తున్నాయని కన్నా మండిపడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు, ఇంటెలిజెన్సు వ్యవస్థ ఘోరంగా విఫలమైందని కన్నా లక్ష్మీనారాయణ దుయ్యబట్టారు. పోలీసు వ్యవస్థను తెలంగాణలో ఎన్నికల సర్వేల కోసం, సొంత ప్రయోజనాల కోసం టీడీపీ వాడుకోంటోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్లు తెరవాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రలతల విషయంలో దృష్టి సారించాలని సూచించారు.

ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబును ఒక ఏజెన్సీ పిలిస్తే అమెరికా పర్యటన వెళ్లారని...అయితే ఆయన ఐక్యరాజ్యసమితి సమావేశానికి వెళుతున్నట్లు నాటకాలు ఆడుతున్నారని కన్నా ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు మళ్లీ వ్యవసాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నదుల్లో చెరువుల్లో మట్టిని, ఇసుకను తవ్విన చంద్రబాబు పర్యావరణ గురించి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రతిపక్ష పార్టీలన్నీ కలసి ప్రధాని నరేంద్ర మోడీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ...ఏపీ సీఎం చంద్రబాబుతో స్నేహం చేయడం వల్లే మోడీపై గాలి విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2007లో యూపీఏ హయాంలోనే రాఫెల్ యుద్ధ విమానాల కోసం టెండర్లు పిలిచారని కన్నా గుర్తుచేశారు. రాఫెల్ యుద్ధ విమానాల ధర విషయంలో అనుమానాలుంటే కాగ్‌తో విచారణ జరిపించుకోవాలని అరుణ్ జైట్లీ విసిరిన సవాల్‌ను విపక్షాలు స్వీకరించాలన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

జాయింట్ కలెక్టర్ జి సృజన, ఐటీడీఏ పీవో డీకే బాలాజీ, జి సి సి ఎం డి టి.బాబూరావునాయుడు , పోలీస్ శాఖ అడిషనల్ డీజి లు జి హరీష్ రావు గుప్తా, ఏ బి వెంకటేశ్వర్లు, డి ఐ జి శ్రీకాకుళం ఎస్ పి త్రివిక్రమ్ వర్మ, పాడేరు నర్సీపట్నం ఏఎస్పీ లు ఆరిఫ్ హాఫీజ్, అమిత్ బర్దర్ తదితరులు కిడారి సర్వేశ్వరరావు కు శ్రద్ధాంజలి ఘటించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళులర్పించారు.

**పాడేరు ప్రధాన రహదారుల్లో భారీ ర్యాలీ**

ప్రభుత్వ విప్, అరకు శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు అకాల మరణాన్ని జీర్ణించుకోలేని గిరిజన ప్రజానీకం, పార్టీ కార్యకర్తలు కన్నీరుమున్నీరుగా విలపించారు. గిరిజనాభివృద్ధికి అహర్నిశలు పాటుపడే గొప్ప ప్రజానాయకుడిని కోల్పోయామని అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కిడారి సర్వేశ్వరరావు పార్థివ దేహంతో పాడేరు ప్రధాన రహదారుల్లో భారీ ర్యాలీ నిర్వహించి అమర్రహే కిడారి సర్వేశ్వరరావు అంటూ వెలిగితే చాటారు. మావోయిస్టులది అనాగరిక, అమానుష చర్య అంటూ తీవ్రంగా ఖండించారు. పాడేరు సిరి కల్చర్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కిడారి సర్వేశ్వరరావు అంత్యక్రియలకు రాష్ట్ర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు, గిరిజన ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరై తమ ప్రియతమ నాయకునికి కన్నీటితో తుది వీడ్కోలు పలికారు.

**డాక్టర్ యమ్ వీ వీ ఎస్ మూర్తి తీవ్ర దిగ్భ్రాంతి**

అరకు ఎమ్మెల్యే కిడారు సర్వేశ్వర్రావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శాసన మండలి సభ్యులు డాక్టర్ యమ్ వీ వీ ఎస్ మూర్తి గిరిజనప్రాంత అభివృద్ధి కి కిడారి సర్వేశ్వర్రావు, సోమ ఏంతో కృషి చేసారని ,నిరంతరం గిరిజనుల మధ్యలోనే ఉంటూ వారి అభి అభివృద్ధిని కోరుకున్న వారిని కోలుపోవడం చాల బాధ కారమని తేలియజేస్తు వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తలియజేసిన డాక్టర్ యమ్ వీ వీ ఎస్ మూర్తి

**కిడారి హత్యతో షాక్‌కు గురయ్యా: గిడ్డి ఈశ్వరి**

అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మావోయిస్టుల చేతిలో హత్యకు గురికావడం తనను షాక్‌కు గురిచేసిందని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. పాడేరులో కిడారి మృతదేహానికి నివాళులర్పించిన ఆమె... ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కిడారి సర్వేశ్వరరావు తన కుటుంబసభ్యుడని.. తన పిన్ని కుమార్తెకు భర్త అని తెలిపారు. ఆయన మరణవార్త వినగానే కుటుంబసభ్యులమంతా దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు.







# డెంగ్యూ నివారణకు కృషి

- కె.కె.రాజు



విశాఖపట్నం : 33 వార్డు లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కె.కె.రాజు పర్యటించి డెంగ్యూ జ్వరాలు అధికంగా వుండాటానికి కారనాలు మరియు నివారణ గురించి సంబంచి స్థానిక జీవీఎంసీ సిబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుకున్నారు.

పరిశుభ్రత లేకనే దూమలు ఎక్కువగా ఉంటున్నా యని ఈ దూమల వలన డెంగ్యూ ఒకరినుండి వేరొకరికి సోకుతుంది అని అన్నారు దూమల నివారణకు తగువిధముగా చర్యలు తీసు కోవడం సంబంధించిన శాఖలు విఫలమవు తున్నారని ఈ విషయాన్ని అధికారుల దృష్టి కి తీసుకువెళ్లి ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ఆళ్ల గణేష్,శ్రీనివాస్, గంగా మహేష్, స్థానిక ప్రజలు హాజరయ్యారు

# డయల్ యువర్ కమిషనర్‌కు 19 ఫిర్యాదులు



విశాఖపట్నం, సెప్టెంబరు 24:- జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 19 ఫిర్యాదులు అందాయి. అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి నాలుగు, రెండవ జోన్‌కు సంబంధించి మూడు, మూడవ జోన్‌కు సంబంధించి మూడు, నాలుగవ జోన్‌కు సంబంధించి ఆరు, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవజోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వండి

**- గవర కంచరపాలెం గెడ్డను ప్రక్షాళన చేయండి**

**- సిల్ట్ క్లియర్ చేయండి**

**- గెడ్డకు రెండు ప్రక్కల గార్బేజ్ తొలగించండి**

**- గెడ్డ గట్టులను పరిశుభ్రపరచండి**

**- శానిటేషన్, శానిటైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధవహించండి**

**- 43వ వార్డు గెడ్డ కంచరాం, కంచరపాలెం రైతుబజార్ సందర్శన**

**- జివియంసి స్థలాలను ఆక్రమించకుండా చర్యలు**

**- రెండు రోజులలో సిల్ట్ క్లియరెన్స్, గార్బేజ్ లిఫ్టింగ్ చేయండి**

- కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటన సందర్భంగా సోమవారం ఆయన నాలుగవజోన్ 43వ వార్డు గవర కంచరపాలెం లో పర్యటించారు.

ఈ సందర్భంగా గవర కంచరపాలెం గెడ్డను ప్రక్షాళన గావించాలని, పూడిక తీయాలని ఆదేశించారు. అదేవిధంగా గెడ్డకు రెండుప్రక్కల పేరుకుపోయిన చెత్తను తొలగించాలని పేర్కొన్నారు. గెడ్డ గట్టులపై పశువుల పెంపకంతో పేడ, చెత్త పేరుకుపోయి నందున అనారోగ్యహేతువని, దోమల పెరగడానికి దోహదపడుతున్నందున రెండు రోజుల లో తొలగించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు.

రెండు రోజులలో సిల్ట్ తొలగించాలని, చెత్తను తరలించాలని, గెడ్డ గట్టులు పరిశుభ్రం చేయాలని సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్‌ను ఆదేశించారు.

శానిటరీ మేస్త్రీ పోస్టు ఖాళీగా ఉన్నందున శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించి పారిశుధ్యం నిర్వహించాలని సూచించారు. అనంతరం కంచరపాలెం రైతుబజారును సందర్శించి పరిశు భ్రతపాటించాలని ఆదేశించారు.

అదేవిధంగా డెంగూ జ్వరపీడిత కుటుంబాన్ని పరామర్శించారు.

పర్యటనలో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) జోనల్ ప్రత్యేక అధికారి విజయ్‌మనోహర్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంకై విశ్వబ్రాహ్మణుల భారీ ర్యాలీ



నర్సీపట్నం : తమ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని విశ్వబ్రాహ్మణుల జిల్లా అధ్యక్షులు పెదపాటి గోవిందరావు ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శ్రీకన్య జంక్షన్ వరకు వెళ్లి అక్కడ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు చేరుకుంది. అక్కడ ఆర్డీవో వి.విశ్వేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షులు పెదపాటి గోవిందరావు మాట్లాడుతూ కమ్మరం, కంచరం, వడ్రంగం, శిల్పి, స్వర్ణకారులు అందరూ కలిసి విశ్వబ్రాహ్మణులుగా ఉన్నారన్నారు. కేజి నుండి పిజి వరకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ ఇప్పించాలని కోరారు. ప్రభుత్వ గృహ పథకంలో ఇల్లు లేని విశ్వబ్రాహ్మణులకు ఇళ్లు గానీ, ప్రభుత్వ స్థలం గానీ ఇవ్వాలన్నారు. కార్పెంటర్, స్వర్ణకార వృత్తి వారికి పోలీసులు, ఫారెస్ట్ అధికారుల వేధింపులు లేకుండా చూడాలన్నారు. శిల్పికారులకు, స్వర్ణకారులకు, వండ్రగులకు, కంచర, కమ్మర పని వారికి 5హెచ్‌పి మోటార్‌ల ద్వారా ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం బిసి ఫెడరేషన్‌ను బిసి కార్పొరేషన్‌గా మార్చి మాకు ప్రస్తుతం ఉన్న 15 మంది గ్రూపు కాకుండా ఐదుగురు గ్రూపు ద్వారా లింగ వివక్షత లేకుండా బిసి, కార్పొరేషన్లు, బిసి ఫెడరేషన్ ద్వారా బ్యాంకుల ద్వారా కాకుండా డైరెక్టర్‌గా బిసి కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన విశ్వబ్రాహ్మణులకు రూ.2వేల పెన్షన్ అందించాలన్నారు. వీరు చేస్తున్న ర్యాలీకి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు శాస్త్రి, నాగేశ్వరరావు, నర్సీపట్నం కార్పెంటర్ల సంఘం అధ్యక్షులు సప్పా రమణ, స్వర్ణకారుల సంఘం నాయకులు చిప్పాడ సత్యనారాయణ, జి.సత్యనారాయణ, బాబ్జి, జిల్లా నలుమూలల నుంచి విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 115 పిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 115 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 115 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 17 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 8, నాలుగవ జోన్‌కు సంబంధించి 2, ఐదవ జోన్‌కు సంబంధించి 78, ఆరవ జోన్‌కు సంబంధించి 10 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 14, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 8 , ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 48, అదనపు కమిషనర్(ఫైనాన్స్) విభాగానికి సంబంధించి ఒకటి, యుసిడి విభాగానికి సంబంధించి 7, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 26, ఇతరులకు సంబంధించి 11 పిర్యాదులు అందాయి.

# ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట : 2018-2019 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాశాఖాధికారి కిరణ్మయి తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి రోలుగుంట ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు నిర్వహిస్తు న్నామని, ఆసక్తి గల వారు ఈ నెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఇందిరా మార్కెట్ స్వచ్ఛతే సేవ



నర్సీపట్నం : నర్సీపట్నం ఇందిరా మార్కెట్ స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఎంపిపి సుకల రమణమ్మతో కలిసి ఇందిరా మార్కెట్‌ను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ మున్సిపాలిటీలో చెత్త లేకుండా అందరూ తమ వంతు కృషిచేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేదానికి చర్యలు చేపడతామని, దీనికి అందరూ సహకరించాలన్నారు. మార్కెట్‌లో ఉన్న అని వ్యాపారులకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని సూచించారు. ఈ మున్సిపాలిటీ స్వచ్ఛత లో ముందు ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రుత్తల చినరమణ, ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిడిఒ కార్యాలయ సూపరిండెంటెంట్ బిహెచ్‌వి.రమణబాబు, కౌన్సిలర్లు రుత్తల కృష్ణ, రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# దక్షిణ నియోజక వర్గంలో బైక్ ర్యాలీ





విశాఖపట్నం : జననేత జగన్ ప్రజాసంకల్ప యాత్ర 3000 వేల కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ఆధ్వర్యంలో సుమారు 250 మోటార్ సైకిల్లతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళా హస్పిటల్ నుండి ప్రారంభించి రామటాకిస్ , ఆర్.టి.సి కాంప్లెక్స్ , పాత జైల్ రోడ్, జగదాంబ జె౦.పూర్ణ మార్కెట్, వన్ టౌన్, బెరెక్స్ , డాల్ఫిన్ హోటల్ , గోకుల్ థియేటర్, జ్ఞాన పురం , రైల్వేస్టేషన్ మీదుగా, దొండపర్తి , శ్రీసూర్య థియేటర్, డైమండ్ పార్క్ , మీదుగా కళా హాస్పిటల్ కు ఈ బైక్ ర్యాలీ చేరుకుంది. ఈ బైక్ ర్యాలీలో రాష్ట్ర వైకాపా జనరల్ సెక్రటరీ కోలా గురువులు,రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, నగర మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి , నగర యువజన విభాగం కన్వీనర్ కొండా రాజీవ్ గాంధీ, సిటీ మైనారిటీ సెల్ కన్వీనర్ ఏం.డీ షరీఫ్ మరియు దక్షిణ నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డ్ ల అధ్యక్షులు , వివిధ విభాగాల అధ్యక్షులు అధికసంఖ్యలో యువత ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు

## కిడారి, సోమల హత్య పై దిగ్భ్రాంతి

యలమంచిలి రూరల్ అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమలను మావోయిస్టులు ఆదివారం హత్య చేయడంపై ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి పట్ల పప్పల సంతాపం వ్యక్తం చేశారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

సిసిటివి సిస్టమ్ ఇన్‌స్టలేషన్ & ఆపరేషన్ కొరకు కాంట్రాక్టు

టెండరు ప్రకటన సంఖ్య: WCN/CP/CCTV/2018, తేది. 19.09.2018

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, రాయగడ, పార్వతీపురం, సింహాచలం మరియు దువ్వాడ వద్ద సిసిటివి సిస్టమ్ ఇన్‌స్టలేషన్ & ఆపరేషన్ 03 (మూడు) సంవత్సరాల పాటు చేయుటకు ఆన్‌లైన్ టెండరు ద్వారా కాంట్రాక్టు.

| క్ర.సం | స్టేషన్ | మొత్తం సంఖ్య | అంచనా ధర (రూ.) |
|---|---|---|---|
| 1 | విశాఖపట్నం | 25 TV సెట్లు | 50,19,201/- |
| 2 | విజయనగరం | 10 TV సెట్లు | 10,06,598/- |
| 3 | శ్రీకాకుళం రోడ్ | 06 TV సెట్లు | 6,23,700/- |
| 4 | రాయగడ | 06 TV సెట్లు | 3,72,375/- |
| 5 | పార్వతీపురం | 01 TV సెట్లు | 1,38,027/- |
| 6 | సింహాచలం | 02 TV సెట్లు | 1,72,898/- |
| 7 | దువ్వాడ | 04 TV సెట్లు | 2,83,700/- |

టెండరు ఫారం ఖరీదు: 5,000/-, ... 1,000/- ... 1,00,388/- ... 20,130/- ... 12,475/- ... 7,450/- ... 2,766/- ... 3,465/- ... 5,878/-

వెబ్‌సైట్ నుండి టెండరు ఫారం డౌన్‌లోడ్ 27.09.2018 ... 28.10.2018 ... 29.10.2018 ... 1500 గంటలు ... 29.10.2018 ... 1530 గంటలు

www.eastcoastrail.indianrailways.gov.in & http://tenders.gov.in

PR-353/J/18-19


# నేడు యర్రవరం నల్లకొండమ్మ పండుగ



నాతవరం : నేడు డి.యర్రవరం గ్రామంలో నల్లకొండమ్మ తల్లి పండుగ నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పండుగకు విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్నరు. అమ్మవారి పండుగ సందర్భంగా గుర్రపు పందాలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.అదే విధంగా కోలాటం, తప్పటిగుళ్లు, శక్తివేషాలు, తీన్‌మార్, థింసా, కోబ్రా డ్యాన్స్‌లు, సాంఘిక నాటకాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

గుర్రపు పందాల విజేతలకు ప్రథమ స్థానంకు రూ.12వేలు జ్ఞాపిక అందజేయనున్నారు. మరో ఆరు బహుమతులు ఇచ్చేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయించింది.

# పివిటిజిలకు 487 యూనిట్లు మంజూరు

కొయ్యూరు : ఏజెన్సీ 11 మండలాలతో పాటు మైదాన ప్రాంత ఎనిమిది మండలాల్లోని పివిటిజిలకు 2016-2017, 2017-2018లు సంబంధించి 487 యూనిట్లు శతశాతం రాయితీ రుణాలను అందించనున్నట్లు పాడేరు ఐటిడిఎ ట్రైకార్ సహాయకుడు ఎన్.సీతారామయ్య తెలిపారు. ఈ మేరకు ఇక్కడి విలేకరులతో ఆయన మాట్లాడారు.

మండలంలో 92 దరఖాస్తులు రాగా 32 యూనిట్లు కేటాయించామని తెలిపారు. 19 మండలాల నుంచి 1,629 దరఖాస్తులు వచ్చాయన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ద్రోహ చరిత్ర

తెలంగాణకు రాజకీయ అస్తిత్వం లేకుండా చేయడానికే టీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా ఆలోచించారు. అది సాధ్యం కాకపోగా, తెలంగాణ ప్రజలు తమ సొంత పార్టీని గెలిపించుకొని అభివృద్ధిపథంలో సాగిపోవడాన్ని కాంగ్రెస్ పెద్దలు జీర్ణించుకోలేకపోతున్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికి కోర్టులలో అనేక కేసులు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే కాదా? ఢిల్లీ నుంచి వచ్చిన కాంగ్రెస్ పెద్దలకు ఏ మాత్రం నిజాయితీ ఉన్నా చేసిన పాపాలకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పుకోవాలె. కానీ అబద్ధాలతో తెలంగాణ ప్రజలను నమ్మించలేరు. తెలంగాణ సాధనలో టీఆర్ఎస్ పాత్ర ఏమాత్రం లేదని, ఆ ఘనత అంతా కాంగ్రెస్ పార్టీదే అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి గులాం నబీ ఆజాద్ చెప్పుకోవడంతో, ఎవరి పాత్ర ఏమిటో మరొకసారి మాట్లాడుకోవలసిన అవసరం ఏర్పడ్డది. అసెంబ్లీ ఎన్నికల సందర్భం కనుక కాం గ్రెస్ పార్టీ ప్రచారం కోసం ఆజాద్ ఏవో కొన్ని గొప్పలు చెప్పుకుంటున్నాడని అనుకోవచ్చు. కానీ కండ్ల ముందటి చరిత్రను మొత్తంగా వక్రీకరించి తెలంగాణ ప్రజలను మోసగించడం మాత్రం సాధ్యం కాదు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియలో టీఆర్ఎస్‌ను కనీసం సంప్రదించలేద ని అంటూనే, రాష్ట్ర ఏర్పాటు తరువాత తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఆ తరువాత మోసం చేశారని కూడా ఆజాద్ అనడం ఆశ్చర్యకరం. ఆయన మాటలే పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటు తరువాత టీఆర్ఎస్‌ను విలీనం చేస్తానని కేసీఆర్ హామీ ఇవ్వడం నిజమే అనుకుందాం. దీనిని బట్టి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే షరతును కేసీఆర్ విధించారని ఆజాద్ మాటలే స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కుప్పిగంతులు వేసారో, పార్లమెంటులో, బయటా ఎన్ని నాటకాలు ఆడారో ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఉద్యమం ఉధృతమయినప్పుడల్లా కేసీఆర్‌తో రాయబారాలు సాగించారో, ఎన్నిసార్లు మాటలు మార్చారో, ఎన్ని మడత పేచీలు పెట్టా రో ఎవరూ మరిచిపోని ఇటీవలి చరిత్రే. తెలంగాణ ఏర్పాటులో ఎవరి పాత్ర ఏమిటంటూ చరిత్రను తవ్వడం ద్వారా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ ద్రోహ చరిత్రను మరోసారి గుర్తు చేసినట్టయింది. దశాబ్దాల పాటు కాంగ్రెస్ నాయకులను నమ్ముకొని మోసపోవడం వల్లనే తెలంగాణ ప్రజలు తమకంటూ ఒక సొంత రాజకీయశక్తి అవసరమని భావించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి తెలంగాణ సాధనకు తగిన వ్యూహాన్ని రచించుకొని అలుపెరుగని పోరాటం సాగించారు. చంద్రబాబును ఎదుర్కొనడానికి బెంబేలు పడుతున్న కాంగ్రెస్ నాయకులు 2004 ఎన్నికల సందర్భంగా టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడానికి వీలుగా తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఏరు దాటాక తెప్ప తగులబెట్టినట్టు ఈ కాంగ్రెస్ పార్టీ అధికారానికి రాగానే తెలంగాణ ప్రజలకు మొండిచేయి చూపిం చి, తన నైజాన్ని మరోసారి చాటుకున్నది. ఇటు కాంగ్రెస్, పార్టీ అటు టీడీపీ దగాకోరు రాజకీయాల మధ్య, తెలంగాణ సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాన్ని పణంగా పెట్టడానికి సిద్ధపడ్డారు. ఆయ న నిరాహార దీక్ష చేపట్టడంతో తెలంగాణ అట్టుడికి పోయింది. అసెంబ్లీలోని పార్టీలన్నీ తెలంగాణ ఏర్పాటుకు అంగీకరించాయి. పార్లమెంటు దద్దరిల్లింది. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభి స్తూ, అప్పటి హోంమంత్రి చిదంబరం నోట కేంద్ర ప్రభుత్వ ప్రకటన వెలువడ్డది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పదవిలో ఉన్న ఆజాద్‌కు ఈ విషయా లు తెలువవా? తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకి స్తూ టీడీపీ ఆధ్వర్యంలో ఆంధ్రా నాయకులు రాజీనామా డ్రామాలు ఆడుతుంటే, అందుకు పోటీగా తెలంగాణ నాయకులు రాజీనామాలు సమర్పించడానికి ముందుకురాలేదు. దీంతో తెలంగాణ ఏర్పాటు వెనుకకుపోయింది. దీంతో తమ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందనే భయంతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటుకు సిద్ధపడ్డ ది. గత ఏడు దశాబ్దాల చరిత్రలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన మేలు ఏమీ లేకపోగా, ద్రోహాల చిట్టా చాంతాడంత పొడుగు ఉంటుంది. తరతరాల తెలంగాణ విషాదమంతటికీ కారణం కాంగ్రెస్ పార్టీయే కాదా? ధర్ కమిషన్, ఫజల్ అలీ కమిషన్ నివేదికలకు విరుద్ధంగా, ప్రజాభిష్టాన్ని ఖాతరు చేయకుండా, తెలంగాణను బలవంతంగా ఆంధ్రతో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా? తెలంగాణ ఏర్పాటు కోసం 1969లో విద్యార్థులు ఉద్యమిస్తే, పిట్టలను కాల్చినట్టు కాల్చి అణగదొక్కింది కాంగ్రెస్ పాలకులే కాదా? పెద్ద మనుషుల ఒప్పందాన్ని తుం గలో తొక్కింది, సుప్రీంకోర్టు సమర్థించిన తరువాత కూడా ముల్కీ నిబంధనలను నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ పాలకులే కాదా? దశాబ్దాలపాటు తెలంగాణకు నీళ్ళు, నిధులు, నియామకా లు దక్కకుండా చేసి, విధ్వంసం సృష్టించింది.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ వ్యథ విభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 22 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. చీపురుపల్లి మండలానికి ఒక వ్యక్తి ఉద్యోగరీత్యా వేరే ప్రాంతం నుండి తన కుటుంబం నుండి వలస వచ్చి, నివాసం ఉంటున్నట్లు, సదరు వ్యక్తిని చీపురుపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి గత కొంత కాలంగా వేధిస్తున్నట్లు, తన భార్యకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ వాస్తవాలను తనకు నివేదించాలని, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా బొబ్బిలి ఎఎస్పీని ఆదేశించారు. రామభద్రపురం మండలం కొండపాలవలస గ్రామానికి చెందిన గర్భాపు రామునాయుడుకు చెందిన ఖాళీ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఎర్రంనాయుడు, కొంతమంది ఆక్రమించు కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని ప్రశ్నిస్తే చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరు వర్గాలకు చెందిన డాక్యుమెంట్లను పరిశీలించాలని, హక్కుదారులు కాకుండా ఎవ్వరైనా స్థలాన్ని ఆక్రమించు కున్నట్లు నిర్ధారణ అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సాలూరు సిఐను ఆదేశించారు. విశాఖపట్నంనకు చెందిన గంగరాజు సత్యన్నారాయణ రాజు ఫిర్యాదు చేస్తూ తనకు గరుగుబిల్లి మండలంలో 1.88 ఎకరాల స్థలం ఉన్నట్లు, సదరు భూమిని స్థానికంగా నివసించే గవరయ్య, కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని ప్రశ్నిస్తే, బెదిరింపులకు పాల్పడుతున్నారని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురి డాక్యుమెంట్లను పరిశీలించాలని, ఈ భూమిపై కోర్టు ఉత్తర్వులు ఏమైనా ఉన్నాయేమో పరిశీలించాలని, వాస్తవాలను తనకు నివేదించాల్సిందిగా పార్వతీపురం సిఐను ఆదేశించారు. బొబ్బిలికి చెందిన పిన్నింటి సుశీల ఫిర్యాదు చేస్తూ తన అన్నదమ్ములు సీతానగరం మండలం దయానిధిపురంలో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించేందుకు కాంట్రాక్టు తీసుకోగా, వారికి సహాయం చేసేందుకు తాను కూడా నిర్మాణం పనులు జరిగినపుడు వెళ్ళేవారని, ఆ సమయంలో ఒక సర్పంచ్ కుమారుడు అక్కడకు తరుచూ వస్తూ, తనతో మాట్లాడేవాడని, అతని ప్రవర్తన నచ్చకపోవడంతో నేను సదరు పని జరిగే ప్రాంతానికి వెళ్లకపోవడంతో, బిల్లులు చెల్లించేందుకు నిరాకరిస్తున్నాడని, న్యాయం చేయాల్సిందిగా కోరారు.

ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ఫిర్యాదికి న్యాయం చేయాల్సిందిగా బొబ్బిలి ఎఎస్పీని ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన సోము నాగమణి ఫిర్యాదు చేస్తూ లంకాపట్నంలో గృహ నిర్మాణ పథకం క్రింద ఇల్లును నిర్మించుకుంటుండగా, అదే ప్రాంతానికి చెందిన బేపురిశెట్టి వెంకటి, కొంతమంది నిర్మించిన మెట్లను కూలదోసినట్లు, న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ విచారణ జరిపి, వాస్తవాలను తనకు నివేదించాలని, ఫిర్యాదికి న్యాయం చేయాలని విజయనగరం 2వ పట్టణ సిఐను ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన సొర్నంపూడి అప్పారావు ఫిర్యాదు చేస్తూ ఉమ్మడి ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్లను తన సోదరుడు తన వద్దనే ఉంచుకునే, ఉమ్మడి ఆస్తిని ఆక్రమించు కొనేందుకు ప్రయత్నిస్తున్నారని, న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ డాక్యుమెంట్లను పరిశీలించాలని, వాస్తవాలను తనకు నివేదించాల్సిందిగా విజయనగరం 2వ పట్టణ సిఐను ఆదేశించారు.

అధికారులతో ఫోనులో మాట్లాడి, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని ఎస్పీ జి.పాలరాజు పోలీసుఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐలు జి. రామకృష్ణ, వై.వి. శేషు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో నేడు వైసీపీ పాదయాత్ర



అనకాపల్లి : పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పట్టణపార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు తెలిపారు. ఉడ్‌పేటలో పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి మూడవేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సంధర్భంగా ఈ పాదయాత్ర నిర్వహించి ఆయనకు సంఘీభావం తెలియజేయడం జరుగుతుందని చెప్పారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ సారధ్యంలో రామచంద్ర థియేటర్ వద్ద, ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి చిననాల్గురోడ్ల జంక్షన్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు 300 మంది కార్యకర్తలతో ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు యువకులు పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని జానకిరామరాజు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో వైసిపి నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, కొణతాల మురళీ కృష్ణ, పొలమరశెట్టి మురళీ , జాజుల రమేష్, ఏవి రత్నకుమారి, గైపూరి రాజు, బొడ్డేడ శివ, కుండల రామకృష్ణ, విల్లూరి శివసూరి, మళ్ల మహేష్ మూనురు శ్రీను, కిట్ట అప్పలరాజు, సమ్మంగి కనకారావు, కోనా ఉమా, రాజుపూడి గణేష్, దాడి గణేష్, కూండ్రపు సత్తిబాబు, డొంకా సత్యనారాయణ, మళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయునికి ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామ నారాయణంలో అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు గావించారు. పూర్వాభాద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు చాణక్య, అనిల్, శ్రీహర్షలు వేద మంత్రాల నడుమ సోమవారం ఉదయం తమలపాకులు, సింధూరపూజ, స్నపనము, పంచా మృతాభిషేకం గావించారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్‌సభ్యులు నారాయణం శ్రీనివాస రావు, నీరజవల్లి దంపతులు, వెంకటరామయ్య, ఆలయ కార్యనిర్వ హణాధి కారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ, భక్తులు పాల్గొన్నారు.

## సమయం

### 'లంచం-మంచం'

అ: సారీ.. సారీ ఏదోక్కసారి
జాలి చూపి... జాబిల్లి చూపించరావే!
చిలకకొట్టు కొట్టె!
రాజమండ్రి జామికాయలు
కొనిపెడ్తా!రావే!
ఆ; సారీ... సారీ... గాని... కాని
ఐతే కాని... గాని
జామికాయలు తిని... తిని పళ్లు
అరిగిపోయాయి
గోరింతా ఆశ జూపి
కొండంతా దోల్చేస్తావ్
చాలు...చాలు... బాబు..
...॥సారీ ..సారీ॥
అ: విమానం ఎక్కిస్తా!
విదేశాలు చూపిస్తా! రావే!
ఆ; సారీ... సారీ...
విదేశాలు చూసి.. చూసి
కళ్లు మసకలు కమ్మాయి
ఎనిచూపిస్తే... మండంతా మ్రింగేస్తావ్
చాలు...చాలు...బాబు..
...॥సారీ ..సారీ॥
అ: జూలరీకి తీసుకెళ్లి
వడ్డానం కొనిపెడ్తా! రావే!
ఆ; సారీ.. సారీ..
వడ్డానం తొడిగి.. తొడిగి
నడుమంతా తట్టాయె, నొప్పాయె
ఆశ జూపి.. ఆకాశానే ఆక్రమిస్తావు
చాలు... చాలు...బాబు..
...॥సారీ ..సారీ॥
అ: ఎండాడలో ప్లాట్ కొని
నీ పేరు మీద అపార్ట్‌మెంట్ కట్టిస్తా!
రావే!
ఆ; సారీ.. సారీ..
అపార్ట్‌మెంట్ ఎక్కి... ఎక్కి
కళ్లు తిరిగి క్రిందకు జారిపడ్తా!
చనువిస్తే... చంకలో కూర్చొంటావ్
చాలు... చాలు... బాబు..
...॥సారీ ..సారీ॥
అ: స్వీట్ స్టాల్ కెళ్తొస్తా!
స్వీట్ కొని... తిన్పిస్తా! రావే!
ఆ; సారీ... సారీ..
ఇప్పటికే షుగర్ పేషెంట్‌నైయ్యాను
పాలందిస్తే... మురిపాలినిగా చేస్తావు
చాలు... చాలు... బాబు..
...॥సారీ.. సారీ॥
అ: తోటకెళ్లి మల్లె పువ్వులు కోసుకొస్తా!
ముస్తాబును చెయ్యిస్తా! రావే
ఆ; సారీ.. సారీ...
కొప్పంతా వూడిపోతుంది
ఎన్నిసార్లు లంచమిచ్చి
మంచం ఎక్కుతానంటావు
చాలు...చాలు... బాబు..
...॥సారీ ..సారీ॥

రచయిత
యల్.సిద్ధు
ఫోన్ నెం:7702977293

## పంచాంగం

మాసం : భాద్రపద; తిథి: పూర్ణిమ ఉ.7.31; ఉత్తరాభాద్ర రా.తె.1.21; ఉ.వ.10.04ల 11.46.

మంగళవారం 25-09-2018

**మేషం** : సోదరీ సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. పందేలు, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి. హోటల్, తిను బండరాలు, వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రైవేట్ ఫైనాన్స్‌లో పొదుపు, వ్యక్తులకు రుణాలు క్షేమం కాదు. సహోద్యోగులతో వాగ్వాదాలు తగదు. వాహనం నడుపు నపుడు జాగ్రత్త అవసరం. **వృషభం** : స్త్రీలలో సంపాదన పట్ల ఆసక్తి మరింత బలపడుతుంది. కుటుంబ సభ్యులతో సంప్రదించి ఒక మంచి నిర్ణయం తీసుకోవాలి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. **మిథునం** : గృహమునకు కావలసిన విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. సంతానం భవిష్యత్ కోసం పొదుపు పథకాలు చేపడుతారు. వృత్తి వ్యాపారాల్లో ఒడిదుడుకులను అధికమిస్తారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. **కర్కాటకం** :రాబడికి మించి ఖర్చులు ఉంటాయి. మత్స్య కోళ్ళ వ్యాపారస్తులకు లాభదాయకం. ఉద్యోగ పండుగ అడ్వాన్స్‌లు మంజూరవుతాయి. భాగస్వామిక సంస్థల్లో మీ పెట్టుబడులు ఉపసంహరించు కుంటారు. **సింహం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. విద్యార్థుల మొండి వైఖరి ఉపాధ్యాయులకి చికాకు కలిగిస్తుంది. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలిస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలు స్వయంగా చూసుకోవడం మంచిది. **కన్య** అయిన వారి రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ఉద్యోగస్తులకు సహోద్యోగులతో మనస్పర్థలు తలెత్తుతాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవడానికి మరింతగా శ్రమించాలి. ప్రయాణంలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. **తుల** :ఆలయ సందర్శనాలలో ఇబ్బందులు తప్పవు. నిరుద్యోగులకు మంచి మంచి అవకాశాలు లభిస్తాయి. ధన వ్యయంతోనే సమస్యలు సానుకూలమవుతాయి. **వృశ్చికం** : దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. కళ, క్రీడ, సాంకేతిక రంగాల వారికి ప్రోత్సాహకరం. పత్రికా సిబ్బందికి ఒత్తిడి, పనిభారం అధికం. వృత్తిపరంగా చిన్నచిన్న చికాకులు ఎదుర్కొంటారు. కోర్టు వాయిదాలు విసుగు కలిగిస్తాయి. సంఘంలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. **ధనుస్సు** : జీవిత భాగస్వామి ఆరోగ్యంలో జాగ్రత్త అవసరం. బెట్టింగ్‌లు జూదాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. బ్యాంకు పనులు వాయిదా పడుట వల్ల నిరుత్సాహం చెందుతారు. **మకరం** : ఆస్తి, స్థల వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. మితిమీరిన ఆలోచనలు మీ మనస్సును వ్యాకుల పరుస్తాయి. పత్రికా సంస్థలలోని వారికి ఏకాగ్రత, పునఃపరిశీలన ముఖ్యం. **కుంభం** : మీ సంతానం మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. హామీలు ఒప్పందాల్లో మీ శ్రీమతి అభిప్రాయం తెలుసుకోవడం ఉత్తమం. చిన్నారులకు విలువైన కానుకలు ఇస్తారు. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. ఉద్యోగస్తులు పెండింగ్ పనులు పూర్తి చేసి అధికారులను ప్రసన్న చేసుకుంటారు. **మీనం** :మీ సంతానం మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. చిన్నారులకు విలువైన కానుకలు ఇస్తారు. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. ఉద్యోగస్తులు పెండింగ్ పనులు పూర్తి చేసి అధికారులను

## బై బై ట్రాఫిక్ గణేష





విశాఖపట్నం: యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యలో నిర్వహిస్తున్న ట్రాఫిక్ గణేషుని మండపం వద్ద అన్న సమారాధన, దీపారాధన, నిమజ్జనోత్సవం కార్యక్రమం ఘనంగా తాటిచెట్లపాలెంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్, తైనాల విజయకుమార్, ఆడారి కిషోర్‌కుమార్, కె.కె.రాజు, మళ్లా శేషు, వెంకటరావు, పైడి రమణ ట్రాఫిక్ వినాయకుడిని దర్శించుకుని ఈ విధంగా సందేశాన్ని ఇచ్చే వినాయకుడిని ఏర్పాటు చేసిన ఫౌండర్ పీలా హరిప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లడ్డు వేలంపాట నిర్వహించారు. తూలుగు సురేష్ రూ.5,000/-లకు లడ్డును దక్కించుకున్నారు. ఆట పాటలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు గిఫ్ట్ పంపిణీ చేశారు. లక్కీ లడ్డు డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో చాలామంది భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## డెంగ్యూ పై గీతం వైద్యవిద్యార్థుల చైతన్యర్యాలీ




విశాఖపట్నం : డెంగూపై ప్రజలలో అవగాహన కలిగించడంతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తలపై చైతన్యం కలిగిస్తూ గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జమ్‌సర్) వైద్య కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారంస్థానిక జాలరిపేట, గొల్లల ఎండాడ గ్రామాలలో ర్యాలీని నిర్వహించారు. జిమ్‌సర్ వైద్యకళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆద్వర్యంలో జరిగిన ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.పి.రావు, జిమ్‌సర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ జండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు స్థానిక ప్రజల ఇళ్ళకు వెళ్ళి పరసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని, దోమలు వ్యాప్తి చెందకుండా నీటి నిల్వ ప్రాంతాలు, మురికి నీటి పై దోమల మందును పిచికారి చేయాలని సూచించారు. డెంగూపై తెలుగులో ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

కార్యక్రమంలో జిమ్‌సర్ ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రమ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.రమణ రావు, జమ్‌సర్ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004



37వవార్డు పరిధిలో గల కప్పరాడ గ్రామంలో నివసిస్తున్న నల్లమట్టి దివ్య అను అమ్మాయి అకస్మాత్తుగా మరణించటంతో 37వవార్డు అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు చంద్రన్న భీమా 5000 /- (ఐదువేల రూపాయలు ) ఆమెకు నామినిగా ఉన్న కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. మిగిలిన భీమా మొత్తమును త్వరలోనే తమ బ్యాంకు ఖాతాకు జమ చేసే విధంగా చూస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణ స్వామి, ఆరోగ్య మిత్ర పాల్గొన్నారు.

## విషజ్వరాలపై బ్రాండిక్స్ మహిళా కార్మికులకు అవగాహన సదస్సు



అచ్యుతాపురం: విషజ్వరాలు ప్రబలకుండా తమ పరిశర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఎమ్‌పిడిఒ పి.బలరాముడు అన్నారు. సోమవారం సెజ్‌లో గల అతి పెద్ద మహిళా పరిశ్రమ అయిన బ్రాండిక్స్‌లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాలపై మహిళా కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాదులు వస్తున్నాయన్నారు. అందు వలన దోమలు వృద్ధి చెందకుండా, దోమ కాటుకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా నీటి నిల్వల వలన దోమలు వృద్ధి చెందుతున్నా యన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిశర ప్రాంతాలు చెత్తా, చెదారం, నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఉఛితంగా హెూమియో మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారిణి కనకమహాలక్ష్మి, వైద్య సిబ్బంది లండా అప్పలకొండ, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## గీతంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఉత్తమ సేవకులకు అవార్డులు



విశాఖపట్నం : జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో తేది: 24-09-2018న ఘనంగా నిర్వహించారు. గీతం ఇనిస్ఠిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జరిగిన కార్యక్రమానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగింస్తూ యువతలో సేవాభావాన్ని పెంపోందించడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సామాజిక బాద్యతను ఎన్ఎస్ఎస్ యువతరానికి గుర్తు చేసే విధంగా ఉందన్నారు. వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమాజాన్ని దగ్గర నుంచి పరిశీలించడానికి ఎన్ఎస్ఎస్ ముఖ్య భుమిక వహిస్తోందన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో పాల్గొంటున్న యువత స్వభావంలో మార్పులు గమనిం చామన్నారు. గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ స్వామి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా గీతం ఇంజనీరింగ్ విద్యార్ధులు పల్స్ పోలియో, రక్తదానం, అడవుల సంరక్షణ, పాఠశాలలు, గ్రామాల దత్తత వంటివి చేపడుతున్నారని తెలిపారు. రికార్డు స్థాయిలో గడిచిన మూడేళ్ళుగా తెన్నేటిపార్కులో ప్రతి ఆదివారం స్వఛ్ఛ భారత్ నిర్వహిస్తూ అందరి ప్రశంసలు ఆందుకుంటు న్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

## ప్రతికూల పరిస్థితులలోను
# ప్రపంచంలో ఎత్తైన రైల్వేబ్రిడ్జి నిర్మాణం
### గీతం 'వర్సిటీలో రైల్వేచీఫ్ ఇంజనీర్ సాయిబాబా



విశాఖపట్నం : అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రపంచంలోనే ఎత్తైన రైల్వేవంతెన, ట్రాక్ నిర్మాణ పనులను ఈశాన్య రాష్ట్రాలలో ఒకటైన మణిపూర్‌లో చేపట్టినట్లు భారతీయ రైల్వే చీఫ్ ఇంజనీర్ సాయిబాబా ఆంకాలా వెల్లడిం చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యా లయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఆయన విద్యార్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. మణిపూర్ లోని జిరిబామ్- ఇంఫాల్ ల మధ్య ఎత్తైన పర్వత శిఖరాల మధ్య 10 స్టేషన్‌లను కలుపుతూ నిర్మిస్తున్న 111 కిలోమిటర్ల నిడివిగల ప్రాజక్టు పై భారత ప్రభుత్వం రూ.13809 కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తోందని ఆయన తెలిపారు. ఏసియాన్ దేశాలకు వాణిజ్య సంబంధాలకు, రక్షణ దళాల రవాణాకు వ్యూహత్మకమైన ప్రాంతంగా ఈ ప్రాజెక్టును ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు.పర్యావరణ అంశాలు, ఎడతెరిపి లేని వర్షాలు,నిలువైన పర్వత ప్రాంతాలు తీవ్ర వాదుల హెచ్చరికల మధ్య కొనసాగుతున్న ఈ రైల్వే ప్రాజెక్టు పనులు 2020 సంవత్సరం నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ రైల్వే లైను కోసం పర్వతాలను తొలచి 52 టన్నెల్స్‌ను ఏర్పాటు చేయడం వాటిని మధ్యలో 149 వంతెనలతో ఆనుసంధానం చేయడం ఇంజనీరింగ్ నిపుణులకు పెద్ద సవాలుగా నిలిచిందన్నారు. భుకంపాలకు నిలయంగా ఉండే పర్వత ప్రాం తంలో భూ సామర్ధ్యాన్ని పరిశీలస్తు తాము చేపట్టిన ప్రాజెక్టు ఒక ఇంజనీరింగ్ అద్భుతమని ఆయన పేర్కొన్నారు. దేశంలోని గౌహతి, కాన్పూర్, ఖరగ్ పూర్ ఐఐటిల నిపుణులు అవసరం ఆయిన సాంకేతిక సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ రైల్వే లైను నిర్మాణం అంతా ఒక ఎత్తైతే దానికి సంబంధించి నిర్మాణ అనంతర పర్యవేక్షణకోసం రైల్వేట్రాక్ దిగువన ఉండే వంతెనలలో సెన్సార్‌లను అమర్చి వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించ దలిచామన్నారు. అలాగే రైల్వే లైనులోని వంతెనెల పరిశీలనకు శక్తి వంతమైన డ్రోన్‌లను ఉపయోగించనున్నట్లు ఆయన తెలిపారు.రైల్వే లైను నిర్మాణంలో ఉపయోగించే నిర్మాణ సమగ్రి వ్యర్థాలను సహితం తిరిగి ఉపయోగించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తమతో కలిసి పనిచేయవచ్చునని సూచించారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ అన్సారీ,సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఇన్‌ఛార్జి అధిపతి ప్రొఫెసర్ ఎమ్.రమేష్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ గీతం విద్యార్థి విభాగం ఫ్యాకల్టీ సలహదారు డాక్టర్ పి.చందనకుమారు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార ఆర్భాటాలు మాని ప్రజలకు మెరుగైన సేవలు అందించండి
### వైసీపీ నాయకులు ఆళ్ల డిమాండ్



అనకాపల్లి : అనకాపల్లి జీవిఎంసీ కేవలం ప్రచార ఆర్భాటమే తప్పా ప్రజలకు ఉపయోగ పడడంలేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఆళ్ల నాగేశ్వరరావు, విమ ర్శించారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పట్టణంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు పెరిగిపోయాయన్నారు. మున్సి పాలిటీగా ఉన్నప్పుడే పారిశుధ్యం బాగుం డేదని, జీవిఎంసీలో వీలినం అయిన తర్వాత ప్రజలు వ్యాదులతో ఇబ్బందులకు గురవు తున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా ఉన్నప్పుడు కొద్దో గొప్పో వైద్యం మెరుగుగా ఉండేదని, 250 పడకలను చేసిన తర్వాత ప్రజలు అవస్థలు పెరిగాయన్నారు. సిబ్బంది ఉండడం లేదన్నారు. వైద్యులు కొరత వెంటాడుతున్నారు. ప్రతీ కేసును కేజిహెచ్‌కి పంపించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రచారా ఆర్భాటాలు మాని ప్రజలకు మెరుగైన సేవలు అందేలా, స్థానిక నాయకత్వం అటు జీవీఎంసీని ఇటు ఆసుపత్రి పరిస్తితి మెరుగుపరచాలని కోరారు.

## 30న మహాత్మాగాంధీ సేవాపురస్కార ప్రదానోత్సవం



విజయనగరం : మహాత్మా గాంధీ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా తెలుగుభాషా పరిరక్షణ సమితి, కుసుమంచి ఫౌండేషన్ సంయుక్తంగా ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు తోటపాలెం ఎయిమ్ విద్యాసంస్థలలో విభిన్న రంగాలలో సేవ చేస్తున్న వ్యక్తులకు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు మహాత్మాగాంధీ సేవాపురస్కార ప్రదానోత్సవం నిర్వహిస్తున్నామని తెలుగుభాషా పరిరక్షణ సమితి వ్యవ స్థాపకులు సముద్రాల గురుప్రసాద్ అన్నారు. సోమవారం ఉద యం రింగురోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు, పశ్చిమ గోదావరి, అనంతపురం, హైదరాబాద్, అంతర్వేది తదితర ప్రాంతాలకు చెందిన 40 మందికి పురస్కారాలను ప్రదానం చేయనున్నామని అన్నారు. తొలుత కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు ఉత్సవ ఆహ్వానప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుష్ప, ఎయిమ్ విద్యాసంస్థల పరిపాలనాధికారులు చింతపల్లి, బాలాజీ, కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన 'స్వాతి' కాణిపాక వినాయక ఉత్సవం
### - భక్తిలోనూ సామాజిక సేవ ఉండాలని పిలుపు - స్ఫూర్తినిచ్చిన ఛైర్మన్ కృష్ణారెడ్డి





విశాఖపట్నం : చేసే ప్రతి పనిలోనూ సామాజిక సేవా భావాన్ని కలిగి వుండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, పర్యావరణ ప్రేమికులు, స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వాతి ప్రమోటర్స్ కార్పొరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 11రోజుల పాటు పూజాదికాలు, అన్న ప్రసాద వితరణ జరిపి 'స్వాతి' కాణిపాక వినాయక విగ్రహ అనుపు కార్యక్రమం జరిగింది. బాలయ్యశాస్త్రి లే అవుట్ వద్ద నుంచి అభయాంజనేయస్వామి ఆలయం మీదుగా, షిర్డీసాయి ఆలయం ముందు నుంచి సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుకగా తిరి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్ మీదుగా అల్లూరి సతారామరాజు విగ్రహం నుంచి వెంకోజీపాలెంవైపు సాగి సాగర్‌నగర్ సముద్ర తీరంలో అనుపు జరిపారు. ప్రారంభ ప్రాంతంలో స్వాతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంపాదనలోనూ కొంత సమాజ సేవకు వెచ్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి ప్రమోటర్స్ ఎండి రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జి.రామారావు, ఎంఎస్ఎన్.రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
### జనసేన సీతారాం డిమాండ్



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకునేదిశగా చర్యలు తీసుకోవాలని, జన సేన నియోజకవర్గం నాయ కులు కొణతాల సీతారాం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. రైతులలో ఎక్కువ మంది చిన్న సన్నకారు రైతులు ఉన్నారన్నారు. అధి కారులు వాటిని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. వ్యవసాయ బావులు నిర్మించుకునే స్తోమత లేని, రైతులు భూస్వాముల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్తితులు నెలకొన్నాయన్నారు. నైతిక బాధ్యతతో జనసేన పలు గ్రామాల్లో సొంత నిధులతో బోరు బావులు నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా చిత్త శుద్ధితో నియోజక వర్గానికి ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేసి సన్నకారు రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టాల ఊబిలో ఉన్న రైతులను ఆదుకోవాలని సీతారం విజ్ఞప్తి చేసారు.

## ప్రతి ఒక్క విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలను రూపొందించాలి
### రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ప్రతి ఒక్క విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి నూతన ఆవిష్కరణలను రూపొందించాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆర్‌కెబీచ్ వద్ద గల ఏయూ కన్వెన్షన్ సెంటర్లో రెండురోజుల పాటు జరిగిన ఏపి పాలిటెక్ ఫెస్ట్-2018 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్ధులలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం మంచి సంకేత మన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రతిభ వుంటుందని, భవిష్యత్తులో మరిన్ని నూతన ఆవిష్క రణలను, ఆలోచనలను ముందుకు తీసుకురావాలన్నారు.

టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ జియస్.పాండాదాస్ మాట్లా డుతూ ఈ టెక్ ఫెస్టివల్‌కు 2770 ప్రాజెక్టులు రాగా వాటిలో 309 ప్రాజెక్టులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థినిఆ, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

విజయనగరం : స్థానిక కొండకరకాంలో గల ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎయు ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ చౌదరి అప్పారావు హాజరై విద్యార్థినీ విద్యార్థులు ప్రపంచంలోనే అతి ఎక్కువ మంది సభ్యులు కలిగిన జాతీయ సేవా పథకంలో భాగస్వాములైనందుకు గర్వించాలనే మహాత్మాగాంధీ, వివేకా నందల స్ఫూర్తితో మొదలైన ఎన్ఎస్ఎస్ ఈనాడు ఎంతో మంది యువకులకు సామాజిక స్రృహ, బాధ్యత, అలవర్చిందని తెలిపారు.

**DMK ITI (p)**
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

**ప్రకటన**
**రేషన్‌కార్డు పడిపోయింది**

యానాం యుకెవి నగర్‌కు చెందిన విత్తనాల గంగాధరరావు, S/o వి. వెంకన్న (లేటు)కు చెందిన రేషన్‌కార్డు నెంబర్ 006297 పడిపోయింది. ఈ నెల 17వ తేదీన యుకెవీ నగర్ నుండి భీమ్‌నగర్ ఏటిగట్టు రోడ్డు మార్గంలో రెవెన్యూ కార్యాలయానికి వెళ్తుండగా మార్గం మధ్యంలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికినయెడలా ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాం.

విత్తనాల గంగాధరరావు,
S/o వి. వెంకన్న (లేటు)
డోర్ నెంబర్ 9-2-169 9 వ వీధి యుకెవి నగర్,
యానాం.
సెల్ నెంబర్ 7658915446.

**మహారాజశ్రీ రెండవ డ్రిస్టటు వినియోగదారుల ఫోరం, విశాఖపట్నం.**

**C.C. 238I2018**

**Between :**
M.V.S. నరిశింగరావు ...పిటిషనర్
**And:**
పి.నరశింగరావు
దుర్గాంబికా ప్రయివేట్ చిట్స్(P) Ltd., ...రెస్పాండెంట్
ఛైర్మన్ మరియు M.D

**నోటీసు**

పై నెంబరు **C.C.238/2018** పిటిషనర్ రెస్పాండెంట్ పై వేసిన వాజ్యముపై ఆక్షేపణలు ఏమైనా వుండిన **3 అక్టోబర్ నెల 2018 ఉదయం 10 గంటలకు,** ఖుద్దునగాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి, కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

ఇట్లు
పి.శశాంక్
&
బి.వి.రమణ
ఎడ్వకేట్స్
నక్కవానిపాలెం, విశాఖపట్నం.
9440367225, 9885101072.

## 22వ వార్డులో గడపగడపకు వైయస్సార్

నర్సీపట్నం : మున్సిపాలిటీలో 22వ వార్డులో సోమవారం గడపగడపకు వైయస్సార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ ప్రతీ ఇంటికి వెళ్లి వైయస్సార్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే నవరత్నాలు గురించి వివరించారు. జగన్ ముఖ్యమంత్రి అయితే నవరత్నాల అమలు చేయడంలో పేదలకు ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, బోడపాటి సుబ్బలక్ష్మి, చోటి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అరటిపై ఆకుమచ్చ తెగులు

రావికమతం : కృషి విజ్ఞాన్ కేంద్రం కొండెం పూడి శాస్త్రవేత్త డాక్టర్ సత్తిబాబు దొండపూడి గ్రామంలో సాగవుతున్న అరటి తోటలను పరిశీలిం చారు. వాటిపై సిగటోకా తెగులు ఆశించినట్లు గుర్తించారు. ఈ వ్యాధి సోకిన ఆకులపై మొదటిగా పసుపు రంగు మచ్చలు ఏర్పడతాయన్నారు. అవి పెరిగి పెద్దవై మధ్యలో బూడిద రంగుగా మారి ఆపై గోధుమ రంగులోకి మారతాయన్నారు. కలిసిపోయి ఎండిపోతా యన్నారు. మొక్కకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు.

దీని నివారణకు తోటల్లో కలుపు లేకుండా చూడాలని, తోటలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. మాంకొజెట్ 2.5 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

# క్రీడాకారిణి అభినందించిన మంత్రి మల్లాడి



యానాం: పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన జి. నీలిమను పుదుచ్చేరి ఆరోగ్య, క్రీడలశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అభినందించారు. సోమవారం ఉదయం ఎర్రాగార్డెన్స్‌లోని ఆయన స్వగృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కోచ్ చింతావెంకట్, క్రీడా కారిణి జి. నీలిమా కలిసారు. ఈ సందర్భంగా 1500 మీటర్ల పరుగు పందెంలో యానాం తరుపున పోటీలో పాల్గొని బంగార పతకం సాధించడం పట్ల నీలిమాను అభినందిస్తు మరింత శిక్షణకు కావలసిన ఏర్పాట్లను కోచ్‌లు ఏర్పాటుచేయాలని దానికి కావలసిన ఖర్చును తాను భరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. వచ్చే ఏడాది జనవరిలో ప్రజాఉత్సవాలలో ఘనంగా సత్కరించడమే కాకుండా, రూ. లక్ష నగదుతో ప్రోత్సామిస్తామన్నారు. పేద కుటుంబం నుండి వచ్చి చదువుతో పాటు క్రీడలలో రాణిస్తునందుకు కుటుంబానికి ఆదుకునేందుకు ఈ నగదు ఇవ్వనున్నామన్నారు. యానానికి మంచి పేరు తెచ్చేందుకు మరింత పట్టుదలతో రాష్ట్ర జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకోవాలని ఆ దిశగా కృషిచేయాలని సూచించారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



విశాఖపట్నం: చెంగళరావుపేట పంజా జంక్షన్ నందు 120 సంవత్సరాల నుండి హిందు, ముస్లింల కలయికతో మొహరంను నిర్వహిస్తున్నారు. వప్రజలందరు సుఖసంతోషాలతో కులమత బేధం లేకుండా ఆనందంగా ఉండాలని పూజారి గేష్‌ఖాన్ ప్రార్ధనలు జరిపి తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా ఎఐటియుసి ప్రెసిడెంట్ పడాల రమణ ప్రారంభించారు. పీర్ల కార్యదర్శి దర్మకర్త గంటా వెంకటరావు మాట్లాడుతూ చెంగళరావుపేట గ్రామ ప్రజల సహకారంతో 50 సంవత్సరాల నుండి పీర్ల పండుగను జరుపుచున్నానని ఆ దేవుని ఆశీస్సులు చెంగళరావుపేట వాసులందరిపై ఉండాలని అన్నారు.

ప్రతి సంవత్సరం పంజా జంక్షన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి వారు అన్నదానం నిర్వహిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహించువారు ప్రెసిడెంట్ శెట్టి నర్శింగరావు, జిల్లా సెక్రటరీ బక్కపాటి శ్రీనివాసు, క్యాషియర్ బుకాలి ఖాన్, నందిరాధ కృష్ణ, పైల కృష్ణ, బి. ప్రసాద్ ముగడా వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నభీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం: తగరపువలస జోన్ స్థానిక 9వవార్డులో మృతి చెందిన జలగడుగుల ఉదయ్ భార్య వెంకటలక్ష్మికి చంద్రన్నభీమా తక్షణ సహాయం రూ.5 వేలు తగరపువలస డివిజన్ అద్యక్షులు కొప్పల రమేష్ పంపిణీ చేశారు. అలాగే భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు భీమిలి డివిజన్‌లో 22వ వార్డు ఎగువపేటలో మృతి చెందిన గరికిన ఎల్లయ్య భార్య మహాలక్ష్మి కి భీమా ప్రిమియం బాండు ముప్పయి వేలు అందజేసారు . ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ చంద్రన్న భీమా పరిహారంకు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, ఎం.సంజీవ్, అప్పికొండ.నూకరాజు, కొప్పల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షు రవ్వవెంకటరావు, తెలుగు యువత అధ్యక్షులు తమ్మిన సూరి బాబు, మాదాబత్తుల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



*తూ.గో.జిల్లా అన్నవరం దేవస్థానం హైస్కూల్ నందు చదువుకొన్న పూర్వ విద్యార్థులు 10వ తరగతి (1991-92 బ్యాచ్) దాదాపు 26 ఏళ్ల తరువాత ఆదివారం వారంతా ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి తమ గురువులను ఘనంగా సత్కరించారు*

# టీచర్ పోస్టులు తక్షణం భర్తీచేయాలి

యానాం: స్కూల్ తెరిచి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణం భర్తీచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిఎంకె పార్టీ కన్వీనర్ ఎస్ఎంటి భాషా, డిమాండ్ చేశారు. వివిధ పాఠశాలలో ఏళ్ళతరబడి ఖాళీగాఉన్న టీచర్ పోస్టులను భర్తీచేయకుండా జాప్యంచేయడం వలన విద్యారు&థల భవిష్యతఎతో అధికారులు ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. టీచర్ పోస్టులు భర్తీచేయకపోవడం వెనుక ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించేవిధంగా ఉందన్నారు. ఈ పోస్టులు భర్తీచేయాలని ఏళ్ళ తరబడి అధికారులకు ఫిర్యాదు చేయగా పోస్టులు తీస్తామని పుదుచ్చేరి విద్యాశాఖ అధికారులు ప్రకటనలో భర్తీచేస్తామని ఇచ్చారని కాని ఇప్పటి వరకు ఆదిశగా చర్యలు తీసుకోలేదన్నారు. ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు, అర్హులైన టీచర్లకు పోస్టులను భర్తీచేసి ఉపాధి కల్పించాలన్నారు. లేనియెడలా పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామన్నారు.

# సమతం క్రిష్ణమూర్తికి ఘన నివాళి



యానాం: స్వాతంత్ర సమరయోధుడు ప్రముఖ కవి వైద్యుడు సమతం క్రిష్ణమూర్తి జయంతివేడుకలలో ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఉదయం రాజీవ్‌గాంధీ బీచ్‌లోని ఆయన శిలావిగ్రహానికి మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, విద్యాశాఖాధికారి కాలేసాయినాధ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో ఎస్ఐ కట్ట సుబ్బరాజు, నారాద, నాగేశ్వరరావు, సమచారశాఖ అధికారి కాళ్ళ సత్యనారాయణ, పలువురు అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 2వ సారి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు

**- హేట్‌ట్రిక్ సాధించడమే లక్ష్యం డాక్టర్ తాళాబత్తుల సాయి**



పెద్దాపురం: 2017వ సంవత్సరంలో "సూక్ష్మ ఎలుకలబోను" తయారుచేసినందుకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించానని, 2018లో 'సూక్ష్మ నాట్ నాటికల్ నాట్ బోర్డు'కు రెండువసారి గినిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించడం జరిగిందని, 2019లో మరోక సూక్ష్మ కళాఖండాన్ని సృష్టించి గిన్నిస్ రికార్డులోకెక్కి హేట్ ట్రిక్ సాధించి పెద్దాపురం పట్టణాన్ని ప్రపంచ పటంలో చూడడం నా లక్ష్యం అని డాక్టర్ తాళాబత్తుల సాయి అన్నారు.

ఈ రికార్డు సాధించిన సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోంమంత్రి చినరాజప్ప, మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మునిసిపల్ కౌన్సిలర్లు, మరియు పట్టణ ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలియచేసినట్లు డాక్టర్ సాయి తెలిపారు.

# మహిళ కౌన్సిలర్ రాజీనామా

పెద్దాపురం: పెద్దాపురం పురపాలక సంఘంలో 25వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి యర్రాలక్ష్మి తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ రోజు ఉదయం జరిగిన పురపాలక సంఘం సాధారణ సమావేశంలో ప్రకటించి, సమావేశం నుండి బయటకు వచ్చేసారు. తన భర్తపై జరిగిన చర్యలపై ఫిర్యాదుచేసిన ఎటువంటి న్యాయం జరగలేదని భావిస్తు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ విషయమై చైర్మన్ రాజా సూరిబాబురాజు స్పందిస్తు జరిగిన సంఘటనపై పోలీసు అధికారులతో మాట్లాడి హెచ్చరించడం జరిగిందని అయితే యర్రా లక్ష్మి తన కౌన్సిలర్ పదవికి రాజీనాయాచేయడం దురదృష్టకరమని అన్నారు. అనంతరం చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 23 మంది కౌన్సిలర్లు, కొప్షన్ సభ్యులు, కమీషనర్ శేషాద్రి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ రోజు విద్యాసంస్థల బంద్

భీమునిపట్నం: స్కాలర్షిప్, ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజులు తగ్గించాలని ఈ రోజు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగబోయే బందు కి వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం మరియు అన్ని విద్యార్థి సంఘాలుతో కలిపి విద్యాసంస్థల బందును పిలుపునిచ్చాయి. ఈ బందును జయప్రదం చేయవలసిందిగా భీమిలి వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం అధ్యక్షులు కొయ్య. రామకృష్ణ తెలిపారు. ఇందులో వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త.ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుని నిమజ్జనోత్సవం

రావులపాలెం: మండలంలో వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో భక్త జన సందోహం నడుమ బాణాసంచా కాల్పులతో నిమజ్జన కార్యక్రమంలో అత్యంత వైభవంగా పూర్తి చేసారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. మండలంలోని కొమరాజులంక, రావులపాడు, ఈతకోట, పొడగట్లపల్లి, లక్ష్మీపోలవరం, ఊబలంక, దేవరపల్లి, గోపాలపురం, కేతరాజుపల్లి, వెదిరేశ్వరం వంటి గ్రామాల్లో వినాయకుని నిమజ్జనాలు ఎక్కువగా జరగడంతో సిఐ బొక్కాపెద్దిరాజు, ఎస్సై సిహెచ్. విద్యాసాగర్‌లు తమ సిబ్బందితో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.

# రైతుమిత్రులుకు శిక్షణా తరగతులు

పరవాడ: పరవాడ మండలంలోని పశు సంవర్ధకశాఖలో రైతు మిత్రలు (సామాజిక సమన్వయకర్తలు)తో శిక్షణా కార్యక్రమం సోమవారము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడ పశుసంవర్ధక శాఖ అసిస్టంట్ డైరెక్టర్ డా.రామకృష్ణ కీర్తి పోల్గోన్నారు. అనంతరము అయన మాట్లడుతూ పశువులకు వచ్చే వ్యాధుల గురుంచి, వైద్యం వివరాలు, సీజన్ వారిగా పశువులకు వచ్చే వ్యాధులకు ముందుగా తీసుకునే జాగ్రత్తలు, పశుసంవర్ధక శాఖలో వివిధ పధకాలను, వాటి ఉపయోగాలు, పశుగ్రాస క్షేత్రాలు, పాడి పశువుల పెంపకం, సమీకృత దాణా, క్షీరసాగర, సునందిని, సుఫలం మన కోడి పధకాలు, గొర్రెల మేకల బీమా, పాడి పరిశ్రమలో యాంత్రికత, పాలు పితికే యంత్రాలుపై రైతుమిత్రలుకు శిక్షణ ఇచ్చారు. కార్యకర్తలు ఒక్కొక్కరికీ ప్రతీ నెల రూ.3,000లు గౌరవవేతనంగా ఇవ్వడం జరుగుతుందనీ పేర్కొన్నారు. ఈ శిక్షణ పరవాడ పశువుల ఆసుపత్రిలో రెండు రోజులు ఉంటుందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో లంకెలపాలెం, వాడ చీపురుపల్లి పశువైద్యులు డా.రాంబాబు, డా.సుకన్య, వెలుగు సహాయ ప్రాజెక్ట్ అధికారి రంగారావు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# టీడీపీ ఆధ్వర్యంలో సంతాపసభ



భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, మండల అద్యక్షులు డి.ఎ.ఎన్. రాజు సమక్షంలో సంతాప సభ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఎం.ఎల్.సి, శాసన సభ్యులుగా ఎన్నికై ప్రజాసేవలో నిర్విరామంగా పనిచేస్తూ గిరిజనుల హక్కుల సాధనకై శాసన సభలో కూడా మాట్లాడిన నాయకులు కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమ అని వక్తలు తెలిపారు.

ఒక మంచి నాయుడుని కోల్పోయిన దశలో యావత్ మన్యం అంతా కన్నీరు పెడుతుందంటే వీరియొక్క సేవలు ప్రజల్లో ఏ స్థాయిలో ఉన్నాయో మనం గుర్తించొచ్చు అని తెలియజేసారు. వీరియొక్క మరణం మన్యం ప్రజలకే కాదు తెలుగుదేశం పార్టీ వున్న కుటుంబ సభ్యులు అందరికి తీరని లోటని, వీరి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండల అద్యక్షులు ఎరబాల కృష్ణవేణి, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు కురిమిన లీలావతి, జడ్పీటీసీ సరగడ అప్పారావు, దాకమర్రి సర్పంచ్ అల్లు అప్పల నాయుడు, నూకాలమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కాసరపు నాగరాజు, భీమిలి డివిజన్ ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగీశ్వరావు, తెలుగు యువత అద్యక్షులు కనకల అప్పలనాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడుతూరి శ్రీనివాసరావు, నాయకులు చురకల రమణ, అప్పికొండ అప్పలనాయుడు, , కృష్ణారావు మాష్టర్ కంచెర్ల కామేష్ పాల్గొన్నారు.

# 3,000 కి.లో మీటర్ల పాదయాత్ర విజయంపై కేక్ కట్ చేసిన పర్వత



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర మూడు వేల కిలోమీటర్లు దిగ్విజయంగా సాగిన పాద యాత్రకు అన్నవరంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక మరిడమ్మ గుడి వద్ద ప్రత్తిపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పర్వత. పూర్ణచంద్రప్రసాద్ కేక్ కటింగ్ చేసారు. అనంతరం పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ నాయకత్వంలో వైయస్.జగన్మోహన్ రెడ్డి రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కావాలంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు నినాదాలు చేస్తూ రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని జనాల మద్యకు బాగా తీసుకెళ్లాలని చెప్పి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలని ఆయన మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ టౌన్ అధ్యక్షుడు రాయవరపు.భాస్కరరావు, జిల్లా పార్లమెంటు నియోజకవర్గ ఎస్సీసెల్ కన్వీనర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా, కొండపల్లి.అప్పారావు, బొబ్బరాడ సత్య వరప్రసాద్,బొబ్బిలి వెంకన్న, తాటిపాక.కృష్ణ, బండారు.అర్జునరావు, సరమర్ల. మోషేరావు, మెరపల.చంద్రరావు, కొల్లు. చిన్న, పలివెల.కొండలరావు, కాంద్రకోట.రాజు, కొల్లు. గణేష్, కొవ్వాడ.చిన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సేవా పధక దినోత్సవం




అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ప్రిన్సిపల్ బివియస్ఎన్.మూర్తి మాట్లాడుతూ విద్యతో పాటు సమాజం పట్ల భాద్యతలు ప్రతీ విద్యార్థికి ఉండాలని కోరారు. అలాగే సభా అధ్యక్షుడు డొంకాడ.గిరి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ఎస్ఎస్‌ను ఎక్కువగా ఆదరిస్తుందని దీని ద్వారా సర్టిఫికెట్ పొందిన వార్కి విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తున్నారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంటసాల.వెంకట్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 40 లక్షల మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉన్నారని గాంధీ సెంటినరీ జన్మదినం 1969 వ సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకూ 50 సంవత్సరములు ఎన్ఎస్ఎస్ పూర్తి చేసుకొందని అందుకే నన్నయ్య విశ్వ విద్యాలయం ఈ సంవత్సరమును ఎన్ఎస్ఎస్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడానికి నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ 2 ప్రోగ్రామ్ అధికారి శ్రీమతి మాణిక్యాంబ,శ్రీ వీరభద్రరావు మరియు అద్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని బాటసారి @3000 కి.మీ పైలాన్ ఆవిష్కరణ



**మొదటి పేజీ తరువాయి :**

జనం కోసం చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో సోమవారం మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. విజయనగరం జిల్లా, ఎస్‌కోట నియోజకవర్గం, కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెం వద్ద 3000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాసంకల్పయాత్ర 3000 కిలోమీటర్ల పైలాన్‌ను జననేత వైఎస్ జగన్ ఆవిష్కరించారు. అదేవిధంగా ఈ మైలురాయికి గుర్తుగా రావి మొక్కను అక్కడ నాటారు. చారిత్రాక ఘట్టానికి సాక్షులుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. జననేత పాదయాత్ర 3000 కిలోమీటర్లు చేరుకున్నవేళ తెలుగు రాష్ట్రాలతోపాటు పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సంఘీభావ యాత్రలు కొనసాగాయి.

ప్రజాసంకల్పయాత్రలో నడిచేది తనే అయినా.. నడిపించేది మాత్రం ప్రజల అభిమానమేనని ఏపీ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఎక్కడ పులివెందుల.. ఎక్కడ కొత్తవలస అని, దేవుడి ఆశీస్సులు, ప్రజల అభిమానంతోనే ప్రజాసంకల్పయాత్ర మూడు వేల కిలోమీటర్లు మైలురాయి దాటిందని స్పష్టం చేశారు. 269వ రోజు ప్రజాసంకల్పయాత్రలో భాగంగా కొత్తవలస బహిరంగ సభలో అశేష జనవాహిని ఉద్దేశించి వైఎస్ జగన్ ప్రసంగించారు. ఈ సభలో ఆయన ఇంకా ఏమన్నారంటే.. 'అరకు ఎమ్మెల్యే ఒక దుర్ఘటనలో మృతి చెందడం మనందరికి తెలిసిన విషయమే. ఆ ఎమ్మెల్యే మన పార్టీ వదిలి మనకు మోసం చేసినప్పటికి.. అతని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నా ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నాను. ఈ నియోజకవర్గంలో నడుస్తుండగా.. ఇక్కడి ప్రజలు నాతో అన్న మాటలు.. 2004 ఎన్నికలు తప్పా ప్రతీసారి తెలుగుదేశం గెలిపించామన్నా. ఈ ముప్పై ఏళ్లలో కనీసం మూడంటే మూడు గుర్తుకుపెట్టుకునే పనులు చేయలేకపోయారన్నా అని చెప్పారు. కొత్తవలస, వేపాడు మండలాలు కరువు ప్రాంతాలు.



**పోలవరం పూర్తి అయితే..**

రైవాడ, తాటిపూటి రిజర్వాయర్ల నీటిని వాడుకునేదెప్పుడు అని ఇక్కడి రైతులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితేనే ఇక్కడి రైతాంగానికి మేలు జరుగుతోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పోలవరం ప్రాజెక్ట్ పనులు పరుగెత్తాయి. పోలవరం ప్రాజెక్ట్ పనుల విషయంలో చంద్రబాబు డ్రామాలాడుతున్నారు. ఈ మధ్యనే ఫ్యామిలీని అక్కడికి తీసుకెళ్లారు. నాలుగున్నరేళ్లు పూర్తైనా పునాది గోడలు దాటి పనులు జరగలేదు. డిజైన్లు పూర్తికాలేదు. కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టర్ల పేరుతో బినామీలను తెచ్చుకుని రేట్లు పెంచుకున్నారు. కమీషన్ల కోసమే పోలవరం అంచనా వ్యయం పెంచారు. గత చంద్రబాబు పాలనలో భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ నష్టాల్లోకి వెళ్లింది. మూతబడిన ఈ చక్కెర ఫ్యాక్టరీని ఆ దివంగత నేత వైఎస్సార్ 2004లో తిరిగి తెరిపించారు. మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యారు.. ఆ ఫ్యాక్టరీ రూ. 43 కోట్ల అప్పుల్లో మునిగిపోయింది. ఇక్కడికి చక్కటి రైల్వే వ్యవస్థ ఉంది. కానీ పారిశ్రామిక అభివ ృద్ధి అడుగు వేయలేదు. వైఎస్సార్ హయాంలో శారదా స్టీల్స్, గోల్డ్ స్టార్ స్టీల్స్ పేరిట పలు పరిశ్రమలు ఏర్పాడ్డాయి. ఎస్ కోట, కొత్తవలస మండలాల్లోనే నాలుగు, ఐదు వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. బాబు పాలనలో ఒక్కటంటే ఒక్క ఫ్యాక్టరీ రాలేదు. కొత్త ఉద్యోగాలు దేవుడేరుగు.. జ్యూట్ మిల్స్ మూతబడి ఉన్న ఉద్యోగాలు పోయాయి. విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల పరిశ్రమలు మూతబడే పరిస్థితి నెలకొంది.

**ముప్పై పడకల ఆసుపత్రి ఏమైంది?**

కొత్తవలసలో ముప్పై పడకల ఆసుపత్రి కడతామని చంద్రబాబు గత ముప్పై ఏళ్లుగా చెబుతున్నారు. మరీ ఆ ఆసుపత్రి వచ్చిందా అని అడుగుతున్నా?(ప్రజల నుంచి లేదు లేదు సమాధానం) ఎప్పుడు ఎన్నికలొచ్చినా ఇక్కడికి వచ్చి ఆసుపత్రి, ప్రభుత్వ కాలేజీ అంటాడు. ఇక్కడి ఎమ్మెల్యేకు సొంతంగా ప్రయివేట్ జూనియర్ కళాశాల ఉంది. దీంతోనే ప్రభుత్వ కాలేజీ రాకుండా ఈ ఎమ్మెల్యేనే అడ్డుపడుతున్నాడు. రైతుబజార్ నిర్మిస్తామని హామీ ఇచ్చి మరిచారు. మామిడి తాండ్రకు ఈ ప్రాంతం ప్రసిద్ధి. బీమాలి, అలమండి గ్రామాల్లో తయారు చేస్తారు. మామిడి తాండ్రను నిల్వచేసేందుకు కోల్డ్ స్టోరేజిలు అడిగినా కల్పించలేదు. విశాఖ నుంచి అరకు వరకు ఉన్న రోడ్డును నాలుగు లేన్లుగా మారుస్తానని చంద్రబాబు ఊదరగొట్టారు. మీకేమైనా కనిపించిందా అని అడుగుతున్నా? ఎస్ కోట నియోజకవర్గంలో అవినీతి తప్ప ఏం కనబడటం లేదు. రియల్‌ఎస్టేట్ వెంచర్ వేయాలంటే ఎకరాకు రూ10 లక్షలు ఇవ్వాలంటా. నీరు చెట్టు అని చెప్పి తాటి చెట్టంతా తవ్వేస్తున్నారు. నీరు చెట్టు పేరిట ఇసుకను దోచేస్తున్నారు. దీని పేరుతో బిల్లులు తెచ్చుకుంటున్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారు.

బాబు పాలనలో చదువుకోవాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. ఇంటికో ఉద్యోగం అ?న్నారు.. ఒక్కరికి కూడా ఉద్యోగం రాలేదు. రాష్ట్రంలో లక్షా 42 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉ?న్నాయి. డీఎస్సీ, టెట్, టెట్-2, టెట్-3 అంటూ మోసం చేస్తున్నారు. లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చే ప్రత్యేక హోదాను బాబు తాకట్టు పెట్టారు. హోదాతోనే రాష్ట్రాభివ ృద్ధి అని తెలిసి కూడా తాకట్టు పెట్టారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన రూ.3200 కోట్ల రాయితీలు ఇవ్వడం లేదు. చంద్రబాబు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించుకుంటే ఆరోగ్యశ్రీ వర్తించదట.

కానీ మంత్రి విదేశాల్లోని పంటి వైద్యానికి మాత్రం రూ.3 లక్షలు ఖర్చు చేస్తారు. మరో ఆరునెలల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో ఎలాంటి నాయకుడు కావాలో ఒక్కసారి గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించి ఓటు వెయ్యాలని' వైఎంస్ జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.











జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజాసంకల్ప యాత్ర 3000 వేల కిలోమీటర్ల సందర్భంగా విశాఖపట్నం, విజయనగరం జిల్లాల సరిహద్దు పెందుర్తి నియోజకవర్గం సారిపల్లి వద్ద ఎర్పాటు చేసిన పైలాన్ ప్రారంభోత్సవ వేదిక వద్ద వైకాపా రాష్ట్ర నాయకులు ఉమ్మరెడ్డి వెంకటేశ్వర్లు , దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి , విశాఖ నగర మహిళ అధ్యక్షురాలు గరికిన గౌరి , నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ తదితరులు







# లాస్ ఏంజిల్స్‌లో ఎమ్మెల్సీ మూర్తి పర్యటన



విశాఖపట్నం: అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో గీతం అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి సోమవారం పర్యటించారు. అక్కడి సిట్రస్ వేలీ ఫిజీషియన్స్ గ్రూప్ సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రవాస భారతీయులు. ముఖ్యంగా వైద్యరంగంలోని వారు మాతృభూమికి సేవ చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవాస భారతీయ వైద్యులు చేపట్టే కార్యక్రమాలకు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సిట్రస్ వేలీ ఫిజీషియన్స్ గ్రూప్ అధ్యక్షుడు డాక్టర్ సి.కె.రావు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట-ఎల్బీనగర్ మెట్రోమార్గం ప్రారంభం

## అమీర్‌పేటలో జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ నరసింహన్

హైదరాబాద్: భాగ్యనగరానికే తలమానికమైన హైదరాబాద్ మెట్రో రైలు కారిడార్-1 (మియాపూర్-ఎల్‌బీనగర్) మార్గం సోమవారం ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్.. అమీర్‌పేట నుంచి ఎల్బీనగర్ వెళ్లే మెట్రో రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డి సహా పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. గవర్నర్ సహా ప్రముఖులందరూ అమీర్‌పేట నుంచి మెట్రోలో ఎల్బీనగర్‌కు పయనమయ్యారు. ఈరోజు



సాయంత్రం 6 గంటల నుంచి ఈ మార్గంలో ప్రయాణికులను అనుమతించనున్నారు. నగరంలోనే అత్యంత రద్దీగా ఉండే ఎల్బీనగర్-అమీర్‌పేట మార్గంలో మెట్రో రైలు ఎట్టకేలకు ప్రారంభం కావడంతో నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు శ్రీవారికి పౌర్ణమి గరుడసేవ..

## నాలాయిర దివ్యప్రబంధ మహోత్సవం



తిరుపతి : గరుడసేవను శ్రీవారి వాహనసేవల్లో కెల్లా ముఖ్యమైందిగా పేర్కొంటారు. బ్రహ్మోత్సవాల్లో జరిగే గరుడసేవను తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఇక ప్రతి నెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో శ్రీవారికి గరుడసేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం పౌర్ణమి కావడంతో శ్రీవారికి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్పస్వామి గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించడం ద్వారా సర్పదోష శాంతి, దివ్యమైన జ్ఞానం కలుగుతుందని ప్రశస్తి.

సమస్త వాహనాలలో సర్వశ్రేష్ఠమైన గరుడవాహనంపై ఉన్న స్వామిని దర్శిస్తే, స్వర్గం ప్రాప్తించి, ఇహపరమైన ఈతిబాధల నుంచి ఉపశమనం లభిస్తుంది. గరుడసేవతోపాటు శ్రీవారి మూడో నాలాయిర దివ్యప్రబంధ మహోత్సవం కూడా మంగళవారం నిర్వహించనున్నారు. శ్రీవారి భక్తితత్వాన్ని వ్యాప్తిచేసిన ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలకు విస్తృతంగా ప్రచారం చేసేందుకు పౌర్ణమి గరుడసేవ సందర్భంగా నాలాయిర దివ్యప్రబంధ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా దాదాపు 230 మంది పారాయణదారులు స్వామివారి వాహనం ఎదుట పాశురాలను పారాయణం చేస్తారు. ఇందుకోసం తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల నుంచి పారాయణదారులు విచ్చేయనున్నారు.

## జీవన సాఫల్య సూచీలో

# జాతీయస్థాయిలో సత్తాచాటిన తెలుగు రాష్ట్రాలు

దిల్లీ: గతంలో కేంద్రం విడుదల చేసిన సులభతర వాణిజ్యం ర్యాంకుల్లో ప్రథమ స్థానంతో సత్తా చాటిన తెలుగు రాష్ట్రాలు మరోసారి జాతీయ స్థాయిలో మెరిశాయి. అమృత్ పథకం కింద ఇచ్చే జీవన సౌలభ్య సూచీ- 2018లో దేశంలోనే అగ్రస్థా నంలో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు నిలిచినట్టు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హరదీప్‌సింగ్ పూరీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన నివేదికలో దేశంలో పది అత్యంత నివాసయోగ్య నగరాల్లో కాకినాడ, తిరుపతి, విశాఖ, విజయవాడ గుర్తింపు పొందాయి.

ఈ జాబితాలో తెలంగాణలోని హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లకు గుర్తింపు లభించింది. వ్యవస్థాపక విభాగంలో తిరుపతికి రెండో ర్యాంకు, కరీంనగర్‌కు మూడో ర్యాంకు, హైదరాబాద్ 4, విజయవాడ 9, విశాఖ 10 ర్యాంకుల్లో నిలిచాయి. 2015లో మోదీ సర్కార్ ప్రారంభించిన అమృత్ పథకం కింద పట్టణాల్లో నివసించేవారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా మౌలికవసతి కల్పన, రక్షిత మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యం మెరుగుపరచాల్సి ఉంటుంది. ఈ మూడింటిలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్ చక్కని ఫలితాలు సాధించినట్టు



మంత్రి తెలిపారు. సులభతర జీవన సూచీ ర్యాంకులు ఇచ్చే క్రమంలో ఆయా పట్టణాలకు ఉన్న అవకాశాలు, సమస్యలు, బలం, బలహీనతలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నట్టు తెలిపారు. అమృత్ పథకం కింద సాధిస్తున్న ఫలితాలు సుస్థిర పట్టాభివృద్ధి అంశంలో భారత్ పెట్టుకున్న లక్ష్యాల సాధన దిశగా సాగుతున్న విషయాన్ని రుజువు చేస్తున్నాయని కేంద్రమంత్రి తెలిపారు. ఈ పథకం కింద గత నెల చివరి వరకు దేశవ్యాప్తంగా ఉన్న పట్టణాల్లో 24లక్షల ఇళ్లకు మంచినీటి కుళాయి సౌకర్యం కల్పించామని తెలిపారు.

# హింసతో ఏదీ సాధించలేరు : కోడెల

అమరావతి: హింస, దాడుల ద్వారా ఎవరూ ఏమీ సాధించలేరని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అభిప్రాయపడ్డారు. అరకు ఘటనను తీవ్రంగా ఖండించిన సభాపతి... ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సోమ కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. గాంధీజీ 150 జయంతోత్సవాల సందర్భంగా గుంటూరు రైల్వేస్టేషన్లో జాతిపిత స్వాతంత్రోద్యమ ఘట్టాలను తెలియజేసేలా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను సభాపతి ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభాపతితో పాటు ఎంపీ కనకమేడల రవీంద్ర బాబు, డీఆర్ఎం వీజీ భూమా పాల్గొన్నారు. అరకు ఘటన గాంధీజీ విధానాలకు పూర్తిగా వ్యతిరేకమని వ్యాఖ్యానించారు. ప్రపంచాన్నే గడగడలాడించిన బ్రిటిష్ పాలకుల్ని .. అహింసా విధానం ద్వారా ఓడించిన బాపూజీ మార్గం అప్పటికీ.. ఇప్పటికీ.. ఎప్పటికీ శిరోధార్యమని చెప్పారు. గాంధీజీ... స్వేచ్ఛ భారత్, స్వచ్ఛ భారత్ కోరుకున్నారని....రెండోది ఇంకా సాధించవలసిన అవసరముందన్నారు.


చదవండి
చదివించండి
**విజయభాను**

**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**


# మరో సర్జికల్ స్ట్రైక్ అవసరం : బిపిన్ రావత్

న్యూదిల్లీ: కొన్ని రోజులుగా భారత్-పాక్‌ల మధ్య మాటల తూటాలు పేలుతున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆ దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇమ్రాన్ ఖాన్ శాంతి చర్చలకు మొగ్గు చూపినప్పటికీ తాజాగా పాక్ ఉగ్ర చర్యల ఫలితంగా ఇరు దేశాల మధ్య ఇప్పట్లో చర్చలు జరగని పరిస్థితి ఏర్పడింది. సరిహద్దుల వద్ద, కశ్మీర్‌లో పాక్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుండడంతో ఆ దేశ తీరును తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఇప్పటికే భారత ఆర్మీ స్పష్టం చేసింది. కశ్మీర్‌లో పోలీసులను హతమార్చాలని ఉగ్రవాదులకు ఐఎస్ఐ నుంచి ఆదేశాలు వచ్చాయని భారత నిఘా వర్గాలు కూడా తేల్చి చెప్పాయి.



తాజాగా, సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ... 'మరో సర్జికల్ స్ట్రైక్ అవసరం' అని వ్యాఖ్యానించారు. 'పాకిస్థాన్ తన ఆర్మీని, ఐఎస్ఐని అదుపులో పెట్టుకోలేకపోతే సరిహద్దుల వద్ద పరిస్థితులు సద్దుమణగవు. ఉగ్రవాదులు పోలీసులను లక్ష్యంగా చేసుకోవడం వారి అసహనాన్ని తెలుపుతోంది.

ఉగ్రవాదులపై మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ అవసరం' అని అన్నారు. కాగా, మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ జరుపుతారా? అని నిన్న ఇదే విషయంపై బిపిన్ రావత్‌ను మీడియా ప్రశ్నించగా.. 'సర్జికల్ స్ట్రైక్ అనేది సర్‌ప్రైజ్‌లా ప్రయోగించాల్సిన ఆయుధం వంటిది.. దాన్ని సర్‌ప్రైజ్‌గానే ఉండనిద్దాం' అని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇటీవల కశ్మీర్‌లో అంతర్జాతీయ సరిహద్దు వద్ద ఓ బీఎస్ఎఫ్ జవాను గొంతును కోసి, చంపి పాకిస్థాన్ రేంజర్లు ఘాతుకానికి పాల్పడ్డారు.

గత శుక్రవారం జమ్ముకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఇద్దరు పోలీసు అధికారులు, ఓ కానిస్టేబుల్‌ను అపహరించి దారుణంగా హత్య చేశారు. దీంతో ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు భారత ఆర్మీ ఇప్పటికే తేల్చి చెప్పింది.



**కుంచమాంబా అమ్మవారి ఉత్సవాలలో కొండా రాజీవ్ గాంధీ**

*విశాఖ దక్షిణ నియోజకవర్గం లోని రెల్లి వీధి కుంచమాంబా అమ్మవారి ఉత్సవాల సోమవారం తెల్లవారుజాము నుండే అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. సుమారు నెల రోజుల పాటు జరగబోయే ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవం రోజున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ కుంచ మాంబా అమ్మవారి కి పూజలు నిర్వహించి అనంతరం జరిగిన కుంచ మాంబా అమ్మవారి దండోరా ఉత్సవంలో పాల్గొన్నారు.*

# శరద్ యాదవ్‌కు సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ: జేడీయూ రాజ్యసభ సభ్యత్వంపై అనర్హత వేటుపడిన సీనియర్ నేత శరద్ యాదవ్‌కు సుప్రీంకోర్టు సోమవారంనాడు నోటీసులు ఇచ్చింది. ఆయనపై పడిన అనర్హత వేటుకు సంబంధించి ఆయన వాదన ఏమిటో తెలియజేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. ఈ కేసులో విచారణను రెండు వారాలు వాయిదా వేయాలని ఢిల్లీ హైకోర్టును కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది.







VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com